RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com


ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 143 పేజీలు - 08 సోమవారం 20 ఏప్రిల్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## జలధార కింద అన్ని ఆలయాల పుష్కరిణిల్లో నీరు నింపాలి: చంద్రబాబు



తొలి అక్షరం/అమరావతి,ఏప్రిల్ 19: భూగర్భ జలాలు పెరిగితే విద్యుత్ భారం తగ్గుతుందని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. విద్యుత్ భారం తగ్గితే ఆ నిధులను ఇతర కార్యక్రమాలకు వాడవచ్చునని అన్నారు. ఈ సందర్భంగా జలధార-హారతి కార్యక్రమంపై చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్ జరిపారు. క్షేత్రస్థాయిలో జలధార-జలహారతి పనులను సిఎంకు అధికారులు వివరించారు. 'జలధార' కు అన్నమయ్య కలెక్టర్ ను నోడల్ అధికారిగా నియమించారు. జలధార కింద అన్ని ఆలయాల మిగతా2లో...

## నేడే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ..



తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 19:యావత్ తెలంగాణ ప్రజానీకం ఆసక్తిగా ఎదురుచూస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 'ప్రజా ఆశీర్వాద సభ'కు సర్వం సిద్ధమైంది. కాంగ్రెస్‌ను వీడి కారెక్కుతున్న సీనియర్ నేత జీవన్ రెడ్డిని పార్టీలోకి ఆహ్వానించే ఘట్టానికి సభా ప్రాంగణం ఏర్పాట్లు పూర్తయ్యాయి. రేపు(సోమవారం) సాయంత్రం 4:45 గంటలకు ఎర్రవల్లి నివాసం నుండి హెలికాప్టర్‌లో కేసీఆర్ జగిత్యాలకు బయలుదేరుతారు.జగిత్యాల కలెక్టరేట్ వద్ద ఉన్న హెలిప్యాడ్‌లో దిగి, అక్కడి నుండి నేరుగా కేసీఆర్ పార్టీ కార్యాలయానికి చేరుకుంటారు. అక్కడ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముఖ్య నాయకులతో గులాబీ బాస్ కీలక భేటీ నిర్వహిస్తారు. పార్టీ కార్యాలయం నుంచి సాయంత్రం 6 గంటలకు మిగతా2లో...



## తుది ఒప్పందానికి బహుదూరం

### - అమెరికాతో చర్చలపై ఇరాన్

తొలి అక్షరం/టెహ్రాన్,19: అమెరికా, ఇరాన్ చర్చల్లో కొంత పురోగతి సాధించాయని, అయితే ఒక ఒప్పందానికి రావడానికి ఇంకా చాలా దూరం ప్రయాణిం చాల్సి ఉందని ఇరాన్ పార్లమెంటరీ స్పీకర్, ప్రధాన సంధా నకర్త మొమ్మద్ బఘేర్ ఘాలిబాఫ్ శనివారం ప్రభుత్వ టెలివి జన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. ఇరాన్ ఓడరేవులపై అమెరికా నావికా దిగ్బంధనాన్ని కొనసాగిస్తున్న మిగతా2లో...

## ఆ ఇద్దరి పేర్లూ ఆమోదించండి

● గవర్నర్ కోటా ఎమ్మెల్సీలపై సీఎం రేవంత్‌రెడ్డి ● లోక్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ సందర్భంగా విజ్ఞప్తి



తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 19: గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా మంత్రి అజహరుద్దీన్, ప్రొఫెసర్ కోదండరామ్ పేర్లను ఆమోదించాలని సీఎం రేవంత్ రెడ్డి... రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను కోరారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో గవర్నర్‌ను కలిసి విన్నవించారు. ప్రస్తుతం అసెంబ్లీ, మండలి.. ఏ సభలోనూ అజహరుద్దీన్ సభ్యుడిగా లేరు. ఈ నేపథ్యంలో ఆయన పేరును వెంటనే ఆమోదించాలని సీఎం... గవర్నర్‌కు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఆయన మంత్రి పదవిని చేపట్టి ఈ నెలాఖరుకు ఆర్నెల్లు పూర్తవుతుంది. నిబంధనల ప్రకారం మంత్రి పదవి చేపట్టిన ఆరు నెలల్లోపే ఏదో ఒక సభలో సభ్యుడిగా ఎన్నుకోబడాలి లేదంటే నియమించబడాలి. కానీ అజహరుద్దీన్ విషయంలో ఈ రెండూ జరగలేదు. అందువల్లే సీఎం అత్యవసరంగా గవర్నర్‌తో భేటీ అయినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మిగతా2లో...



## వైఫల్యం మీదే.. దిగిపోండి

### ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగంపై విపక్షాల ఆగ్రహం

### ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు

తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఏప్రిల్ 19: చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే రాజ్యాంగ(131వ సవరణ) బిల్లు లోక్‌సభలో వీగిపోయిన దరిమిలా ప్రధాని నరేంద్ర మోదీ జాతినుద్దేశించి చేసిన ప్రసంగం కొత్త రాజకీయ వివాదానికి దారి తీసింది. అధికారిక జాతీయ ప్రసంగాన్ని ప్రధాని మోదీ పక్షపాత రాజకీయ ప్రసారంగా మార్చివేశారని పలువురు విపక్ష నేతలు ఆరోపించారు. తామేమీ తప్పులు చేయలేదని.. బీజేపీ ప్రభుత్వమే తప్పులు చేసిందన్నారు.

మిగతా2లో...

## బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు...

### 18 మంది మృతి, ఆరుగురికి గాయాలు




### నేను కోలుకుంటున్నా.. మీ అందరి ఆదరణకు

## కృతజ్ఞతలు : పవన్ కల్యాణ్



తొలి అక్షరం/అమరావతి,ఏప్రిల్ 19:తాను క్రమంగా కోలుకుంటున్నానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలిపారు. హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో శనివారం ఆయనకు శస్త్రచికిత్స జరిగింది. పవన్ కల్యాణ్ కొంతకాలంగా సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. సర్జరీ విజయవంతమైందని, తన ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని ఆకాంక్షించిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సినీ ప్రముఖులతోపాటు యావత్ ప్రజానీకానికి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు. పలువురు నేతల ట్వీట్లకు స్పందిస్తూ.. తన ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు.పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై మిగతా2లో...

### ఉత్తరం, దక్షిణం పేరిట

## విభజించే కుట్ర

- మహిళలను వంచించిన కాంగ్రెస్ కూటమి
- ఈ నెల 17 మహిళల చరిత్రలో చీకటి రోజు
- బిల్లు వీగిపోతే ఇండి కూటమి సంబురాలు
- కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే మండిపాటు






## హైదరాబాద్‌లో వడగండ్ల వాన ..

### - వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ

తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 19: హైదరాబాద్‌లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. హైదరాబాద్ , పరిసర ప్రాంతాల్లో వాతావరణం ఒక్కసారిగా చల్లపడింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వడగండ్ల వర్షం కురుస్తోంది. కుత్బుల్లాపూర్ పరిసరాల్లో భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం పడుతోంది.సికింద్రాబాద్ బోయిన్ పల్లి పరిసర ప్రాంతాలలో వడగళ్ల వర్షం కురిసింది. బోయిన్ పల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యాట్నీ, పారడైజ్, మారేడుపల్లి తదితర ప్రాంతాల్లో ఈదురు గాలులతో కూడిన మిగతా2లో...

## రేవంత్ మాటలకు ఎక్కువ.. చేతలకు తక్కువ : హరీష్ రావు



తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 19:సిఎం రేవంత్ రెడ్డి పోవాలి.. 4 కోట్ల తెలంగాణ ప్రజలు మాజీ సిఎం కెసిఆర్ రావాలని కోరుకుంటున్నారని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తెలిపారు. రేవంత్ మొనగాడు కాదు..మోసగాడని ప్రజలందరికీ అర్థమైందని అన్నారు. ఈ సందర్భంగా హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ..క్వింటాలు మీద 7 క్వింటాళ్ల తరుగు పెట్టి గోసపెడుతున్నారని రైతులు అంటున్నారని, వడ్లు కొనడం లేదని..5 కిలోల తరుగు పెడుతున్నారని విమర్శించారు. ఢిల్లీలో ముడుపులు కట్టడం..కుర్చీ కాపాడుకోవడం రేవంత్ రెడ్డి చేసేదని, రేవంత్ మాటలకు

మిగతా2లో...

## ఉద్యమకారులంతా ఒక్కతాటిపైకి రావాలి

- ఉద్యమకారులు జాగృతి పార్టీ వైపు చూస్తున్నారు
- కొత్త పార్టీలో చేరడానికి అన్ని జిల్లాల నుంచి నాయకులు ముందుకు వస్తున్నారు
- బూర్జువా పార్టీలను వదిలి జాగృతిలో చేరండి
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతిలో చేరిన బోథ్ మాజీ ఎంఎల్ఏ రాథోడ్ బాపూరావు



# ఆ ఇద్దరి పేర్లూ ఆమోదించండి

(మొదటి పేజీ తరువాయి)

కె.రామకృష్ణారావు కూడా ఇదే విషయాన్ని గవర్నర్ వద్ద ప్రస్తావించారు. ఒకవేళ సీఎం చేసిన విజ్ఞప్తిని గవర్నర్ తోసిపుచ్చితే ఈనెల 30 తర్వాత అజహరుద్దీన్ తన మంత్రి పదవిని వదులుకోవాల్సి ఉంటుంది. శుక్లాతో భేటీ సందర్భంగా విద్యారంగానికి సంబంధించిన వివిధ అంశాలను ముఖ్యమంత్రి ప్రస్తావించినట్లు సీఎంవో పేర్కొంది. విద్యా సంస్థల్లో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన కల్పించాలని గవర్నర్ ఈ సందర్భంగా సూచించారు. ఇందుకు సంబంధించి విద్యార్థులతో ప్రమాణం చేయించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లోక్ భవన్ ఆధ్వర్యంలో జూన్ 12న ఎల్బీస్టేడియంలో చేపట్టనున్న అవగాహన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

పాఠశాలలు, కళాశాలల్లో అడ్మిషన్ల సమయంలోనే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామనే విధంగా విద్యార్థుల నుంచి ప్రమాణపత్రం తీసుకోవాలని గవర్నర్ కోరారు. ఆయన చేసిన సూచనలన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటామని సీఎం తెలిపారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఉత్తరం, దక్షిణం పేరిట విభజించే కుట్ర

**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 19:** ఈ నెల 17వ తేదీ దేశ మహిళల చరిత్రలో ఒక చీకటి రోజుగా, బ్లాక్ డేగా మిగిలిపోతుందని, ఏఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీ నాయకత్వంలోని ఇండియా అలయన్స్ దేశంలోని మహిళలతో పాటు మొత్తం దక్షిణ భారత దేశాన్ని మోసం చేసిందని కేంద్ర కార్మిక శాఖ సహాయ మంత్రి శోభా కరంద్లాజే మండిపడ్డారు. మహిళలు చిరకాలంగా కోరుకుంటున్న 33 శాతం రిజర్వేషన్ బిల్లుతో పాటు, దక్షిణ దేశ రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడేలా కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ బిల్లును తీసుకునివచ్చిందని ఆమె ఆదివారం నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గుర్తు చేశారు. జనాభా నియంత్రణ పాటిస్తున్న దక్షిణ రాష్ట్రాలకు భవిష్యత్తులో జనగణన తర్వాత అన్యాయం జరగకుండా రక్షణ కల్పించడమే ప్రధాని నరేంద్ర మోడీ ఉద్దేశమని ఆమె స్పష్టం చేశారు. అయితే లోక్‌సభలో ఈ బిల్లులు విఫలమైనప్పుడు కాంగ్రెస్, ఇండీ అలయెన్స్ పార్టీల నాయకులు దేశ ప్రయోజనాలను మరిచి, ఆ వైఫల్యాన్ని పండుగలా జరుపుకున్నారని వారి నవ్వులు, హగ్‌లు దేశాన్ని ఉత్తర-దక్షిణిగా విభజించే కుట్రకు నిదర్శనమని కేంద్ర మంత్రి శోభ మండిపడ్డారు.దక్షిణ భారతానికి న్యాయం చేసే ఉద్దేశంతో కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో మాట్లాడుతూ ప్రతి రాష్ట్రానికి 50 శాతం సీట్లు పెంచుతామని, కేవలం ఒక గంట సమయం ఇస్తే కొత్త బిల్లును తీసుకుని వస్తామని ప్రతిపాదించినప్పటికీ, కాంగ్రెస్, ఇండీ అలయన్స్ పార్టీలు దాన్ని తిరస్కరించాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం తమ రాజకీయ లాభాల కోసం, భవిష్యత్తులో ప్రాంతీయ విభేదాలను మరింత పెంచేలా వారు వ్యవహరించారని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత పదేళ్లుగా మహిళా సాధికారతకు పెద్ద పీట వేశామని విద్య, స్కాలర్‌షిప్‌లు, బీమా పథకాలతో పాటు ముద్ర లోన్లలో 60 శాతం, ఎంఎస్ఎంఇ సబ్సిడీల్లో 53 శాతం మహిళలకే అందించామని పేర్కొన్నారు. ప్రధానిగా ఎబి వాజపేయి ఉన్నప్పుడు స్వయం సహాయక సంఘాల ఆలోచనను విస్తరించి, ఇప్పుడు 3 కోట్లకు పైగా మహిళలను 'లఖ్ పతి దీదీలు'గా తీర్చిదిద్దిన ఘనత తమ ప్రభుత్వానిదేనని, మహిళ చేతిలో డబ్బు ఉంటే కుటుంబానికి, దేశానికి మేలు జరుగుతుందని ఆమె అన్నారు. నేటి మహిళలు రక్షణ రంగంలో ఫైటర్ జెట్‌లు నడుపుతూ దేశానికి సేవ చేస్తున్నారని, అయినప్పటికీ రాజకీయాల్లో వారికి సరైన అవకాశాలు రాకుండా కాంగ్రెస్ వంటి పార్టీలు అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. మోదీ ప్రభుత్వంలో ముద్ర లోన్లలో 63-64 శాతం మహిళలకే దక్కాయని, ఎంఎస్ఎంఈ సబ్సిడీలు 53 శాతానికి పైగా మహిళలు పొందారని స్పష్టం చేశారు. కర్నాటక కోస్టల్ ప్రాంతంలోని మత్స్యకార మహిళల జీవనశైలిని ఉదాహరణగా చూపుతూ, మహిళల చేతిలో ఆర్థిక శక్తి ఉంటే నిర్ణయాధికారం ఎలా మారుతుందో ఆమె వివరించారు. కాంగ్రెస్‌లో వారసత్వ రాజకీయాలు కాంగ్రెస్‌లో మహిళలకు అవకాశం అంటే అది కేవలం ఇందిరా, సోనియా, ప్రియాంక గాంధీ వంటి ఒకే కుటుంబానికి పరిమితమని విమర్శించారు. దేశంలోని తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక, తమిళనాడు, కేరళలలో సీట్లు పెంచే ప్రతిపాదనను అడ్డుకోవడం ద్వారా ఇండియా కూటమి దక్షిణ భారతాన్ని మోసం చేసిందని ఆమె ఆరోపించారు. ముఖ్యంగా నియోజకవర్గాల పునర్విభజన వల్ల తెలంగాణలో ఎంపీ సీట్లు 17 నుండి 26కు, ఆంధ్రప్రదేశ్‌లో 25 నుండి 38కి పెరుగుతాయని, ఈ ప్రయోజనాన్ని ఇండీ కూటమి అడ్డుకుందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకత్వం గురించి మాట్లాడుతూ, ఆ పార్టీలో కేవలం 'ఖాన్దాన్' (వారసత్వ) రాజకీయాలే నడుస్తాయని, జార్కిహోళి కుమార్తెకు టికెట్ ఇవ్వడాన్ని ఆమె ఉదహరించారు. రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో తనను తాను 'జాదూగర్' (మాంత్రికుడు) అని సంబోధించుకుంటూ అపరిపక్వంగా ప్రవర్తించారని ఆమె విమర్శించారు.సిఎంపై నిప్పులు చెరిగిన శోభ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై, ప్రజలకు చేసిన అన్యాయం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆమె నిప్పులు చెరిగారు. గత ఎన్నికల సమయంలో మహిళలకు రూ. 2500 ఆర్థిక సాయం, విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటీలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ఆసరా పెన్షన్ల పెంపు, పెళ్లైన ఆడబిడ్డలకు తులం బంగారం వంటి ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ అమలు చేయలేదని మండిపడ్డారు. ప్రజలకు అబద్ధపు హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకుని మోసం చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని విమర్శించారు. చివరగా తెలంగాణ ముఖ్యమంత్రి కేవలం హైకమాండ్‌ను సంతోషపెట్టడానికే ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, హామీల అమలులో విఫలమై రాష్ట్ర ప్రజలను 'పిక్ పాకెట్' చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు, ఎంపీ డికె అరుణ పాల్గొన్నారు.

# ఉద్యమకారులంతా ఒక్కతాటిపైకి రావాలి

**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 19:** ప్రజలకు సేవ చేసేందుకు అడ్డంకిగా ఉన్న బూర్జువా పార్టీలను వదిలేసి కొత్త రాజకీయ శక్తిగా రాబోతున్న జాగృతిలో చేరాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమకారులు జాగృతి పార్టీ వైపు చూస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పని చేసిన నాయకులంతా ఇప్పుడు తెలంగాణ అభివృద్ధి కోసం ఒక్కతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. కొత్త పార్టీలో చేరడానికి అన్ని జిల్లాల నుంచి నాయకులు ముందుకు వస్తున్నారని చెప్పారు. బోథ్ మాజీ ఎంఎల్ఎ, కాంగ్రెస్ నాయకుడు రాథోడ్ బాపూరావు ఆదివారం తన అనుచరులతో కలిసి తెలంగాణ జాగృతిలో చేరారు.కల్వకుంట్ల కవిత ఆయనకు కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు. 2007లో కుటుంబంతో సహా తాను బోథ్‌కు వెళ్లి అక్కడి ఆదివాసీలు, గిరిజనుల కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించానని గుర్తు చేసుకున్నారు. వాన పడితే ఆదివాసీ గూడాలు, మన్నెం జ్వర పీడితులతో నిండి ఉండేదని.. ఆ పరిస్థితి నుంచి మార్పు రావాలనే తెలంగాణ సాధించుకోవాలని అందరం ఐక్యంగా ఉద్యమించామని గుర్తు చేశారు. ఏ స్పిరిట్ తో రాష్ట్ర సాధన కోసం ఉద్యమించామో ఇప్పుడు రాష్ట్ర పునర్నిర్మాణం కోసం అదే స్ఫూర్తితో పని చేయాల్సి ఉందన్నారు. రాథోడ్ బాపూరావు ఉద్యోగాన్ని వదులుకుని తెలంగాణ ఉద్యమంలో పని చేశారని చెప్పారు. ఆయన తెలంగాణ జాగృతి నుంచే బిఆర్ఎస్‌లో చేరి రెండు సార్లు ఎంఎల్ఎ అయ్యారని.. ఇప్పుడు కొత్తగా ఏర్పాటు చేయబోయే పార్టీలో చేరుతున్నారని తెలిపారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కొత్త పార్టీకి ఆదరణ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సిరిసిల్ల జిల్లా నుంచి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సహా పలువురు నాయకులు జాగృతిలో చేరారని అన్నారు.ఆదివాసీల మతం కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలి జనగణనలో ఆదావాసీల మతం కోసం ప్రత్యేక కాలమ్ ఏర్పాటు చేయాలని కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.

ఆల్ ఇండియా ఆదివాసీ కాన్‌స్టిట్యూషన్ రైట్స్ అండ్ కల్చరల్ ప్రొటెక్షన్ జెఎసి జాతీయ అధ్యక్షుడు, ఖమ్మం జెడ్‌పి మాజీ చైర్మన్, మాజీ ఎంఎల్ఎ చందా లింగయ్య దొర ఆధ్వర్యంలో జెఎసి నాయకులు ఆదివారం జాగృతి కార్యాలయంలో కవితతో భేటీ అయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ విధానాలతో ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను చందా లింగయ్య దొర ఈ సందర్భంగా వివరించారు.

కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పెసా చట్టానికి తూట్లు పొడుస్తూ ఆదివాసీల హక్కులను హరిస్తోందని అన్నా రు. రాజ్యాంగంలోని 5, 6 షెడ్యూళ్లలో ఆదివాసీలకు ఉన్న రక్షణలను తొలగిస్తోందని పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో వడగండ్ల వాన ..

(మొదటి పేజీ తరువాయి)

వర్షం కురిసింది. సికింద్రాబాద్ కంటోన్మెంట్లోని వివిధ ప్రాంతాల్లో వడగండ్ల వాన కురుస్తోంది.కూకట్‌పల్లి, మూసాపేట్, జేఎన్‌టీయూ , నిజాంపేట్, కేపీహెచ్‌బీకాలనీ, ప్రగతి నగర్ బాచుపల్లి తదితర ప్రాంతాల్లో సాయంత్రం అకస్మాత్తుగా వడగళ్ల వాన కురిసింది. వేడి వాతావరణం కొనసాగుతున్న సమయంలో ఒక్కసారిగా గాలివానతో పాటు వడగళ్ల వర్షం పడటంతో ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు.ఈ వర్షం కారణంగా వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉరుములు, గాలులతో కూడిన వర్షాలు, వడగళ్ల వానలు సంభవిస్తున్నాయని, వచ్చే కొన్ని గంటలు కూడా ఇలాంటి పరిస్థితులు కొనసాగే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చింతల్, పద్మనగర్‌లో గాలి వాన ధాటికి వేర్లతో సహా భారీ వృక్షం కూలింది. చెట్టు దాటికి రెండు కరెంట్ స్తంభాలు నేలకొరిగాయి. పలు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. దీంతో రహదారులపైకి వాన నీరు చేరి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.ఔటర్ రింగ్ రోడ్ పరిసరాల్లోనూ భారీవర్షమే పడింది. కొన్నాళ్లుగా భానుడి భగభగలతో అల్లాడిపోతున్న నగరవాసులకు ఈ వర్షం ఉపశమనం కలిగించింది. ఉక్కపోతతో నగర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వాతావరణం చల్లబడి ఏకధాటిగా వర్షం కురవడంతో ప్రజలు స్వాంతన పొందారు.

## రేవంత్ మాటలకు ఎక్కువ.. చేతలకు తక్కువ : హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కువ..చేతలకు తక్కువని ఎద్దేవా చేశారు. ఎస్ఎల్ బిసిలో మృతదేహాలను బయటకు తీయని దద్దమ్మ రేవంత్ రెడ్డి ప్రభుత్వమని, రైతుబంధు రూ.15 వేలు, బోనస్ ఇస్తామన్నారని ఇచ్చారా? అని ప్రశ్నించారు.రైతు డిక్లరేషన్ పై రాహుల్ గాంధీ పెదవి మూసుకున్నారని, రుణమాఫీపై మొదటి సంతకం అన్నారని.. దేవుళ్లపై భద్రాద్రి రాములు, యాదాద్రి లక్ష్మినర్సింహ స్వామి, మెదక్ చర్చిలపై ఒట్టు పెట్టారని మండిపడ్డారు. వంద రోజుల్లో రుణమాఫీ చేస్తామని చెప్పారని, బ్యాంకుల అకౌంట్లు విలీనం కాకుండా రైతులకు రుణమాఫీలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ మాటలు నమ్మి డబ్బులు కట్టి మోసపోయారని, అసెంబ్లీలో రుణమాఫీపై నిలదీస్తే అయిందని అబద్దాలు చెబుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ వచ్చాక 4 రైతుబంధు వచ్చాయని..ఒక్క రైతుబంధే వేశారని.. రెండు విడతల రైతుబంధు ఎగ్గొట్టారని, గత యాసంగికి ఇవ్వలేదని హరీష్ రావు దుయ్యబట్టారు.

## కేసుల భయంతో బానిసలా బతుకాలా..?..

**- సోదరుడు జగన్‌పై వైఎస్ షర్మిల విమర్శలు**



**తొలి అక్షరం/అమరావతి, ఏప్రిల్ 19:** దత్తపుత్రుడు జగన్ తెర తొలగిందని, బీజేపీతో పెట్టుకున్న అక్రమ పొత్తు తేటతెల్లమైందని ఆయన సోదరి, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. విపక్షం ముసుగులో ఉన్న వైఎస్సార్సీపీ సైతం ఆర్ఎస్ఎస్ పక్షమేనని నిజ నిర్ధారణ జరిగిందని అన్నారు. బిల్లులను అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలు ఏం సాధించాయి..? అని వైసీపీ అధినేత జగన్ ప్రశ్నించడంపై ఆమె స్పందించారు. టీడీపీ, జనసేనలను మించి మోదీని ఇంతలా మోయాలా..? మన దేశ రాజ్యాంగ పరిరక్షణ కంటే బీజేపీ భజనే ముఖ్యమా..? అని ప్రశ్నించారు.అక్రమ డీ లిమిటేషన్ బిల్లుపై ఎన్‌డీఏ పక్షాన నిలబడ్డందుకు జగన్ సిగ్గుపడాలని షర్మిల అన్నారు.

## జలధార కింద అన్ని ఆలయాల పుష్కరిణిల్లో నీరు నింపాలి: చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

పుష్కరిణిల్లో నీరు నింపాలని, అర్బన్ మండలాల్లో నోడల్ అధికారులుపర్యవేక్షించాలని చంద్రబాబు సూచించారు. నీటి సంరక్షణలో అన్నయ్య జిల్లా మోడల్ ప్రతిచోటా అమలు కావాలని, జలధార-జలహారతిలో ప్రజలను భాగస్వాములు చేయాలని చంద్రబాబు పేర్కొన్నారు.

## నేడే కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ..

(మొదటి పేజీ తరువాయి)

భారీ ర్యాలీగా కేసీఆర్ సభా ప్రాంగణానికి వెళ్తారు. అనంతరం జీవన్ రెడ్డికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తారు.

## తుది ఒప్పందానికి బహుదూరం

(మొదటి పేజీ తరువాయి)

నేపథ్యంలో పదేపదే విశ్వాస ఉల్లంఘనలు జరుగుతున్నాయని పేర్కొంటూ శనివారం హెర్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. దీనికి ముందు హెర్ముజ్ జలసంధి గుండా సురక్షితంగా ప్రయాణించడానికి నౌకలు రుసుము చెల్లించాలని ఇరాన్ ఒత్తిడి చేసింది. రుసుము చెల్లించే నౌకలకు చెల్లించని వాటి కంటే ప్రాధాన్యత ఉంటుందని ఒక సీనియర్ ఇరాన్ అధికారి సీఎన్ఎన్‌కి తెలిపారు.ఈ చర్య అమెరికాతో చర్చలను క్లిష్టతరం చేసినప్పటికీ హెర్ముజ్ జలసంధిలోని పరిస్థితిని ఘాలిబాఫ్ ఇరాన్‌కు ఒక వ్యూహాత్మక విజయంగా అభివర్ణించారు. శత్రువును మేము నాశనం చేయలేదు. వారి వద్ద ఇప్పటికీ డబ్బు, ఆయుధాలు ఉన్నాయి. కాని వ్యూహాత్మకంగా మా చేతిలో వారు ఓటమి పాలయ్యారు అని ఘాలిబాఫ్ వ్యాఖ్యానించారు. చర్చలు కొనసాగుతున్నప్పటికీ కీలకమైన విభేదాలు ఇంకా పరిష్కారం కాలేదని, అందువల్ల ఏదైనా పురోగతి సాధించడానికి ఇంకా చాలా సమయం పడుతుందని ఆయన సూచించారు. చర్చల్లో చాలా అంతరాలు ఉన్నాయని, తుది షరతులపై చర్చించే దశకు ఇరు పక్షాలు ఇంకా చేరుకోలేదని ఆయన చెప్పారు.**మా అణు హక్కులను కాదనడానికి ట్రంప్ ఎవరు?** ఇరాన్ అణు హక్కులను నిరాకరించే అధికారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు లేదని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్ అదివారం స్పష్టం చేశారు. సమీపిస్తున్న కాల్పుల విరమణ గడువుకు ముందు అమెరికా, ఇరాన్ మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మేం అణు హక్కులను వినియోగించుకోకూడదని ట్రంప్ ఆదేశిస్తున్నారు. అది ఏ నేరానికి అనేది చెప్పడం లేదు. ఒక దేశం హక్కులను హరించడానికి ఆయన ఎవరు? అని జెష్కియన్ అన్నట్లు ఐఎస్ఎన్ఏ వార్తా సంస్థ పేర్కొంది.

## వైఫల్యం మీదే.. దిగిపోండి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించని ఆ పార్టీ అధికారంలోంచి దిగిపోవాలని వారు డిమాండ్ చేశారు. గత 12 ఏండ్లుగా చెప్పుకోదగ్గదేమీ సాధించలేక, నిరాశ నిస్పృహలకు లోనైన మోదీ జాతిని ఉద్దేశించి చేసే అధికారిక ప్రసంగాన్ని బురద జల్లుడు, పచ్చి అబద్ధాలతో నిండిన రాజకీయ ప్రసంగంగా మార్చారని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు ఖర్గే విమర్శించారు.తృణమూల్ అధినాయకురాలు, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందిస్తూ.. ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్) ప్రక్రియ, మహిళా రిజర్వేషన్లపై ప్రధాని ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లును లోక్‌సభలో ఆమోదింపచేయడంలో విఫలమైన కారణంగా ఎన్డీయే ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు ప్రాతినిధ్యం వహించలేదనే విషయం స్పష్టమైందని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. అందువల్ల కేంద్రంలో అధికారంలో కొనసాగే హక్కు ఆ కూటమికి లేదన్నారు. ప్రధాని తన ప్రసంగం ద్వారా అసెంబ్లీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని సీపీఐ ఎంపీ పీ సంతోష్ కుమార్ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు ఆదివారం లేఖ రాశారు. దీనిపై ఈసీఐ వెంటనే జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. దూరదర్శన్, సంసద్ టీవీ వంటి ప్రజా వేదికలపై ఆ ప్రసంగాన్ని ప్రసారం చేయడం ప్రభుత్వ వనరుల దుర్వినియోగానికి పాల్పడడమేనని ఆయన ఆరోపించారు.

## బాణసంచా ఫ్యాక్టరీలో పేలుడు..

**తొలి అక్షరం/విరుధునగర్, ఏప్రిల్ 19:** తమిళనాడులోని విరుధునగర్ జిల్లా కట్టనర్‌పట్టి గ్రామంలో ఆదివారం ఓ బాణసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించి 18 మంది మరణించగా, ఆరుగురు గాయపడ్డారు. ఫ్యాక్టరీ లోపల ఫ్యాన్సీ టపాసులకు గొలుసులు అతికించడంలో 30 మంది కార్మికులు నిమగ్నమై ఉన్న సమయంలో ఈ పేలుడు సంభవించినట్లు తెలిసింది. పేలుడు ధాటికి భవనంలో కొంత భాగం కూలిపోయింది. గోవిందపల్లూరుకు చెందిన ముత్తు మాణిక్కం అనే వ్యక్తి ఈ ఫ్యాక్టరీ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. పేలుడుతో ఆ ప్రాంతంలో భయాందోళన నెలకొన్నది.సహాయక చర్యల కోసం అత్యవసర బృందాలు ఘటనా స్థలికి చేరుకున్నాయి. క్షతగాత్రులను వెంటనే విరుధునగర్‌లోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కాగా పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి స్టాలిన్ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు.

## నేను కోలుకుంటున్నా.. మీ అందరి ఆదరణకు కృతజ్ఞతలు : పవన్ కల్యాణ్

(మొదటి పేజీ తరువాయి)

ఆయన సోదరుడు, మెగాస్టార్ చిరంజీవి ఎక్స్ వేదికగా స్పందించారు. కల్యాణ్ బాబుకు వైద్య ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని, ప్రస్తుతం ఆయన క్షేమంగా, నిలకడగా కోలుకుంటున్నారని చిరంజీవి చెప్పారు. వైద్యుల సూచన మేరకు సాధారణ కార్యకలాపాల్లోకి తిరిగి రావడానికి సుమారు వారం రోజులు పట్టవచ్చునని తెలిపారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. 'మీ అందరి ప్రేమకు, ప్రార్థనలకు ధన్యవాదాలు' అని చెప్పారు. దీనికి పవన్ కల్యాణ్ స్పందిస్తూ.. 'ధన్యవాదాలు అన్నయ్య. మీ ప్రేమ, ఆశీస్సులు, నిరంతర సంరక్షణకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మీ మాటలు వెచ్చదనాన్ని, రక్షణను, బలాన్ని ఇస్తాయి. మీ ఆశీస్సులతో త్వరలోనే కోలుకుని తిరిగి ప్రజాసేవకు వస్తాను' అని బదులిచ్చారు.మరో సోదరుడు, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు కూడా పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మన ప్రియతమ నాయకుడు పవన్ కల్యాణ్‌కు శస్త్రచికిత్స విజయవంతమైందని, ఆయన కొన్ని రోజులు విశ్రాంతి తీసుకుని, నూతన శక్తితో తిరిగి వస్తారని పేర్కొన్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనమందరం ప్రార్థిద్దామని పోస్ట్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి కూడా పవన్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. దీనికి పవన్ స్పందిస్తూ.. నా ఆరోగ్యం కోసం మీరు తెలిపిన శుభాకాంక్షలకు ధన్యవాదాలు వైఎస్ జగన్ గారూ.. నేను క్రమంగా కోలుకుంటున్నా అని పేర్కొంటున్నారు. మీ ఆదరణకు కృతజ్ఞుడను అని బదులిచ్చారు.అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, గవర్నర్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నారాయణ, అచ్చెన్నాయుడు, సత్యకుమార్ యాదవ్, స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు పవన్ కల్యాణ్ కోలుకోవాలని తమ సందేశాల్లో పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి నా పూర్తి సహకారం








**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

**- ఉప్పల్ ప్రెస్ క్లబ్ 2026 డైరీని ఆవిష్కరించిన ఎమ్మెల్యే**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి. సైదులు),ఏప్రిల్19:** జర్నలిస్టుల సంక్షేమం వారి సమగ్ర అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ ముందుంటానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం ఉప్పల్ భగాయత్‌లోని 'శ్రీరస్తు కన్వెన్షన్'లో జరిగిన ఉప్పల్ ప్రెస్ క్లబ్ (ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా) నూతన సంవత్సర -2026 డైరీ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. క్లబ్ అధ్యక్షులు వద్దేపల్లి కిషోర్,ప్రధాన సలహాదారు కంచుకట్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డైరీని ఆవిష్కరించి మాట్లాడారు. జర్నలిస్టులందరూ ఐక్యమత్యంతో ఉంటేనే తమ హక్కులను సాధించుకోవడం సాధ్యమవుతుందని ఆయన సూచించారు. **అసెంబ్లీలో జర్నలిస్టుల గళం వినిపిస్తా:** జర్నలిస్టులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలపై రానున్న అసెంబ్లీ సమావేశాల్లో గళమెత్తుతానని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. **నివేశన స్థలాలు:** ఉప్పల్ ప్రాంత జర్నలిస్టులకు గతంలో కేటాయించిన ప్లాట్ల అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తి,ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. **ఇందిరమ్మ ఇళ్లు:** అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా చొరవ తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మున్సిపల్ మాజీ ఛైర్మన్ మేకల శివారెడ్డి, దుబ్బ నరసింహారెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నేతలు తాడూరి శ్రీనివాస్, గంధం నాగేశ్వరరావు, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఆకారపు అరుణ్ పటేల్, నెర్ధం భాస్కర్ గౌడ్, కోల రవికుమార్ గౌడ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. అలాగే ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఆనంద నరసింహారెడ్డి,పంబిళ్ల కుమార్ (ప్రధాన కార్యదర్శులు),ఓంకార్ సంతోష్, పయ్యావుల సంతోష్ (వర్కింగ్ ప్రెసిడెంట్లు),హైకోర్టు న్యాయవాది కోండ్రోన్ పల్లి గిరిబాబు (లీగల్ అడ్వైజర్),పెద్ద సంఖ్యలో మీడియా ప్రతినిధులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయం




**తొలి అక్షరం /మేడిపల్లి/ ఏప్రిల్ 19:** వేసవికాలంలో రహదారుల వెంట వెళ్లే వాహనదారులు బాటసారుల దాహార్తిని తీర్చడం అభినందనీయమని మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ నియోజకవర్గం పోచారం పరిధిలోని చౌదరిగూడ వెంకటాద్రి టౌన్షిప్ వద్ద ఎస్ వై ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సామల సందీప్ రెడ్డి ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ యువ నాయకుడైన సామల సందీప్ రెడ్డి తన ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడని ఇందులో భాగంగా వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఇటువంటి చలివేంద్రాలను కూడా ఏర్పాటు చేయడం మంచి పరిణామమని కొనియాడారు. ఈ చలివేంద్రాలను నిరంతరం పర్యవేక్షిస్తూ బాటసారులకు వాహనదారులకు చల్లటి త్రాగునీటిని అందించి వారి దాహార్తిని తీర్చాలని సూచించారు.

# నాగార్జున పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవం "ఆరోహన"






**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 19:** నిన్న రామన్న పేట మండల కేంద్రంలోని నాగార్జున పాఠశాలలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ సంవత్సరానికి "ఆరోహణ" అనే థీమ్‌ను ఎంపిక చేశారు. "ఆరోహణ" అంటే విజయపథంలో ముందుకు సాగడం అనే అర్థాన్ని సూచిస్తుంది. ఈ థీమ్ ద్వారా విద్యార్థులు తమ జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రేరణ పొందారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఎంతో అద్భుతంగా ప్రదర్శించారు. వారి ప్రతిభ అందరినీ ఆకట్టుకుంది. ముఖ్య అతిదిగా దుబ్బ కిషన్ ఇంటెలిజెన్స్ సి ఐ హాజరై విద్యార్థులు మొబైల్ ఫోన్ కు దూరంగా ఉంటూ చదువుతో పాటు ఆటల్లో రాణించాలన్నారు.జబర్దస్త్ ఫేమ్ రాజమౌళి మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదిగి తల్లి తండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కాంక్షించారు..కట్ట శేఖర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకుని అనుకున్న లక్ష్యాన్ని సా దించాలన్నారు. డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ పుస్తక పఠనాసక్తి పెంపొందించుకుని క్రమశిక్షణతో చదువులో రాణించాలన్నారు. పి.శ్రీనివాస్ పి.హెచ్ డి స్కాలర్ మాట్లాడుతూ ప్లే వే మెథడ్ విద్యాబోధన ద్వారా విద్యార్థులు సులభంగా నేర్చుకోగలరన్నారు.విద్యార్థుల తల్లి తండ్రులు జిక్ర తబస్సుం,వసుంధర వేదికను పంచుకొని స్కూల్ తో అనుభవాలను పంచుకున్నారు స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ నాగరాజు వార్షికోత్సవం ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పాల్గొని సమగ్ర అభివృద్ధిని సాధించాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ రేఖ వార్షిక నివేదికను సమర్పిస్తూ పాఠశాల సాధించిన విజయాలు, విద్యార్థుల ప్రతిభ, మరియు భవిష్యత్ లక్ష్యాల గురించి వివరించారు. ఆమె తన ప్రసంగంలో విద్యార్థులను మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అక్రమ్ ,సంతోష నరసింహ, సంధ్య, విజయ్ శ్రీ, వినిష లత మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి భారీగా కాంగ్రెస్‌లో చేరికలు

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ టిపిసీసీ వైస్ ప్రెసిడెంట్ హన్మాండ్లు ఝున్సీ రాజేందర్ రెడ్డి**







**తొలి అక్షరం/పెద్దవంగర ఏప్రిల్ 19:** మండలంలోని వద్దేకోతపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన సుమారు 200 మంది కార్యకర్తలు, ప్రముఖ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. చేరిక కార్యక్రమం గ్రామంతో పాటు మండల రాజకీయాల్లోనూ చర్చనీయాంశంగా మారింది.ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేమురుగొమ్ముల వేణుగోపాల్ రావు, కావ్య దంపతులు తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు బొల్లు ఉషయ్య.కేశబోయిన సుభాష్ చంద్ర రాజు, దంతాలపల్లి సతీష్, సోమరపు పరుశురాములు, దండుగుల సంధ్య శ్రీకాంత్ తదితరులు కూడా బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. మొత్తం 200 మందికి పైగా ఒకేసారి పార్టీ మారడం స్థానికంగా కాంగ్రెస్ పార్టీకి పెద్ద బలంగా భావిస్తున్నారు.ఈ చేరిక కార్యక్రమానికి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కొత్తగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం, అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రజల ఆశయాలను నెరవేర్చడం తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వంపై విశ్వాసంతోనే తాము ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని నమ్మకం వ్యక్తం చేశారు.ఈ భారీ చేరికలతో మండలంలో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరిందని, రాబోయే రోజుల్లో పార్టీ కార్యకలాపాలు మరింత వేగవంతం కానున్నాయని స్థానిక నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ పరిణామం రాబోయే రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు..ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్.మాజీ ఎంపీటీసీ దంతలపెల్లి రవి. గ్రామ పార్టీ అధ్యక్షులు దంతలపెల్లి ఉపేందర్. సీనియర్ నాయకులు బండారి వెంకన్న. మలే మోహన్ రావు.శివరాత్రి సంపత్. ముత్తినేని వెంకన్న. గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేత



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 19:** చౌటుప్పల్ సెక్షన్ ఎస్ లింగోటం ఆపరేటర్ గా విధులు నిర్వర్తిస్తూ గత నెల ఫిబ్రవరిలో అకాల మరణం పొందిన బొడ్డు నరేష్ కుటుంబ సభ్యులను పరమర్శ కుటుంబానికి అండగా ఉంటామని మనో ధైర్యం కల్పించి 44500 /- రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన 1104 యూనియన్ చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షుడు అల్లే రమేష్, కార్యదర్శి గంగుల సోమేశ్వర రెడ్డి, వివరాల్లోకి వెళితే వలిగొండ మండలం అరూర్ గ్రామ వాస్తవ్యులు బొడ్డు నరేష్ విద్యుత్ సంస్థలో గత 15 సంవత్సరాల నుండి సంస్థలో ఆర్టిజన్ కార్మికుడిగా విధులు నిర్వర్తిస్తూ ఆకస్మత్తా అనారోగ్యానికి గురయి ఫిబ్రవరి నెలలో మరణించటం జరిగింది, వారి కుటుంబ నేపద్యం గమనించి వారి కుటుంబానికి అండగా ఉంటామని చెప్పి కుటుంబానికి మనోధైర్యం కల్పించిన చౌటుప్పల్ డివిజన్ 1104 యూనియన్, ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, డివిజన్ జాయింట్ సెక్రటరీ నోముల యాదయ్య, సబ్ డివిజన్ లీడర్ నల్ల రాములు, సెక్షన్ లీడర్ గాజుల మహేష్, మచ్చ లింగ స్వామి, రమేష్, కిరణ్ రెడ్డి, నరేష్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు,

# మోడీ పతనం ఖాయం

**దైదరవీందర్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి**



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 19;** పార్లమెంట్‌లో ఈ దేశాన్ని కబళించేందుకు చూసిన బీజేపీ కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే విధంగా బీజేపీ చేస్తున్న రాజకీయాలకు దేశ ప్రజలు ఇక మోసపోవడం లేదు.భారతదేశంలో ఉన్న ప్రతిపక్ష పార్టీలు ఒకే వేదికపైకి వచ్చి 'ఇండియా' కూటమిగా ఏర్పడి బీజేపీకి గట్టి ప్రత్యామ్నాయం చూపిస్తున్నాయి. ఈ కూటమికి నాయకత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ మరోసారి తన నాయకత్వాన్ని నిరూపించారు.డీలిమిటేషన్ అంశాన్ని మహిళా రిజర్వేషన్ బిల్లుతో ఇతర బిల్లులతో లింక్ చేయడం పూర్తిగా తప్పు. ఇది ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేసే విధంగా ఉంది. అభివృద్ధిలో ముందున్న దక్షిణాది రాష్ట్రాలకు ఈ బిల్లు వల్ల నష్టం కలుగుతుంది.ఈ అన్యాయాన్ని అడ్డుకోవడానికి దక్షిణాది రాష్ట్రాలన్నీ ఐక్యంగా నిలవాల్సిన అవసరం ఉంది. అందుకే అన్ని రాష్ట్రాల ముఖ్యమం త్రులు, రాజకీయ పార్టీలు ఏకతాటిపైకి రావాలని ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ పోరాటంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలమైన శక్తిగా పనిచేశారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో 'ఇండియా' కూటమి బలంగా ఈ బిల్లును అడ్డుకుంది.మోదీకి కౌంట్‌డౌన్ మొదలైంది. దక్షిణాది రాష్ట్రాలకు మోదీ అన్యాయం చేయాలని చూస్తుంటే, రాహుల్ గాంధీ , మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గట్టిగా నిలబడి ఈ రోజు బిల్లును అడ్డుకోవడం గొప్ప విషయం.మహిళా రిజర్వేషన్ బిల్లుపై కూడా బీజేపీ వైఖరి స్పష్టంగా లేదు. ఈ బిల్లు విషయంలో బీజేపీ ద్వంద్వనీతి కనిపిస్తుంది. మహిళా బిల్లును అమలు చేయాలనే ఉద్దేశం లేకుండా కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం బిల్లును వాడుకుంటున్న విధానం నిన్న తేటతెల్లమైంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యలే ఈ విషయాన్ని బయటపెట్టాయి. బిల్లు ఆమోదం పొందకపోయినా తమకు నష్టం లేదని చెప్పడం వారి అసలు ఉద్దేశాన్ని వెల్లడిస్తుంది.దక్షిణాది రాష్ట్రాలను బలహీనపరిచే ప్రయత్నాలను ప్రజలు గట్టిగా తిప్పికొడుతున్నారు. ఈ నేపథ్యంలో 'ఇండియా' కూటమి దేశాన్ని రక్షించే శక్తిగా నిలుస్తోంది.భవిష్యత్తులో కూడా ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, చిన్న రాష్ట్రాల హక్కులను రక్షించడానికి మా 'ఇండియా' కూటమి పోరాటం కొనసాగుతుంది.తెలంగాణ రాష్ట్రం తరఫున, దక్షిణాది రాష్ట్రాల ఐక్యత కోసం కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

# బాలెంల ఉమేష్ పుట్టినరోజు వేడుకలు

**● బాటసారుల దాహార్తిని తీర్చేందుకు 'చలివేంద్రం' ఏర్పాటు**



**తొలి అక్షరం /కొడకండ్ల ఏప్రిల్ 19:** సామాజిక సేవా దృక్పథంతో పుట్టినరోజు వేడుకలను జరుపుకోవడం అభినందనీయమని మొండ్రాయి గ్రామ సర్పంచ్ గునిగంటి వెంకన్న అన్నారు. కొడకండ్ల మండల యూత్ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ బాలెంల ఉమేష్ పుట్టినరోజును పురస్కరించుకుని, క్రేజీ పెయింటింగ్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వేసవి కాలంలో ఎండలు తీవ్రంగా ఉన్న తరుణంలో, ప్రయాణికులు మరియు బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఉమేష్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరం. ఆడంబరాలకు పోకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలతో పుట్టినరోజు జరుపుకోవడం యువతకు ఆదర్శనీయం అని తెలియజేశారు. మండుటెండల్లో ప్రయాణించే వారికి చల్లటి తాగునీరు అందుబాటులో ఉంచడం ద్వారా పుట్టినరోజుకు నిజమైన సార్థకత చేకూరిందని అతిథులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మొండ్రాయి గ్రామ ఉపసర్పంచ్ మచ్చ శోభ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు మరియు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొని ఉమేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# సొంతింటి కలను నిజం చేయడమే తమ లక్ష్యం





**తొలి అక్షరం /మేడిపల్లి/ ఏప్రిల్ 19:** హైదరాబాద్ మహానగర శివారు ప్రాంతంలో నివసించే ప్రతి మధ్యతరగతి వ్యక్తి సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా తాము పని చేస్తున్నామని ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి బిల్డర్ బండి సతీష్ గౌడ్ అన్నారు. మేడ్చల్ జిల్లా కాచవాని సింగారం శివారులో నూతనంగా తీర్చిదిద్దిన మలిపెద్ది హనుమంత్ రెడ్డి ఎంక్లేవ్ వెంచర్ లాంచింగ్ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంతరావు మలిపెద్ది సుధీర్ రెడ్డి ఈర్జాదిగూడ మాజీ మేయర్ అమర్ సింగ్ తో పాటు పలువురు రాజకీయ ప్రముఖులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు బిల్డర్లు కన్స్ట్రక్షన్ కంపెనీల నిర్వాహకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సతీష్ గౌడ్ మాట్లాడుతూ.. హైదరాబాద్ మహానగరంలోని ఉప్పల్ ప్రాంతానికి కేవలం పది నిమిషాల దూరంలో ఔటర్ రింగ్ రోడ్డుకు అత్యంత సమీపంలో ప్రధాన రహదారిని అనుకొని అన్ని రకాల అనుమతులు అన్ని రకాల సదుపాయాలతో ఈ వెంచర్ను ప్రారంభిస్తున్నామని తెలిపారు. సొంతిల్లు నిర్మించుకునే వారికి, ప్లాట్లపై పెట్టుబడి పెట్టాలి అనుకునే వారికి అత్యంత అనువైన వెంచర్ అని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ పార్ట్నర్లు స్వామి ఉదయ్ కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వైఖరికి బీజేపీ భారీ నిరసన




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ అమరవీరుల స్తూపం సమీపంలోని అదాలత్ జంక్షన్ వద్ద,భారత పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ మరియు ఐ ఎన్ డి ఐ కూటమి "నారీ శక్తి వందన్ అధినియం" (మహిళా రిజర్వేషన్ బిల్లు)కు వ్యతిరేకంగా వ్యవహరించిన తీరును నిరసిస్తూ బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ వైఖరికి వ్యతిరేకంగా దిష్టిబొమ్మ దహనం చేసి తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.పోలీసు బలగాలు అడ్డుకునేందుకు ప్రయత్నించినప్పటికీ,కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొన్న అనంతరం దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం కొనసాగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ డి ఐ కూటమి ఎంపీలు దేశ మహిళలకు లోక్‌సభ,రాష్ట్ర అసెంబ్లీలలో 33% మహిళా రిజర్వేషన్ కల్పించే చారిత్రాత్మక "నారీ శక్తి వందన్ అధినియం" బిల్లుకు వ్యతిరేకంగా వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమని అన్నారు.ఇది మహిళా సాధికారతకు వ్యతిరేకమైన చర్యగా ఆయన తీవ్రంగా విమర్శించారు.ఇది దేశ మహిళల హక్కులపై జరిగిన "బ్లాక్ డే" అని పేర్కొంటూ, కాంగ్రెస్ పార్టీ గతంలో కూడా మహిళా రిజర్వేషన్ అంశాన్ని వ్యతిరేకించిన చరిత్ర ఉందని ఆయన గుర్తు చేశారు.అలాగే డిలిమిటేషన్ అంశంపై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని,వాస్తవానికి డిలిమిటేషన్ ద్వారా దక్షిణ భారత రాష్ట్రాల సీట్లలో తగ్గింపు జరగదని, సమతుల్యతతో న్యాయబద్ధంగా అమలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.బీజేపీ ఈ ప్రక్రియను రాజ్యాంగబద్ధంగా,సమగ్ర అభివృద్ధి దిశగా సమర్థిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు రావు పద్మా రెడ్డి,చాడ స్వాతి,డా. విజయ్ చంద్ర రెడ్డి,కార్పొరేటర్లు రావుల కొమల కిషన్,గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి,మహిళా మోర్చా అధ్యక్షురాలు రత్న లక్ష్మి,జనరల్ సెక్రటరీ డా. సంద్ర మధు,వైస్ ప్రెసిడెంట్లు కూతురు రాజు,తోపుచర్ల అర్చన,బైరి శ్రవణ్,రాడారపు శివ,నర్మెట్ట శ్రీనివాస్,సెక్రటరీలు వాసుదేవ రెడ్డి,బొమ్మసాని అనిల్,కొండం రవీందర్ రెడ్డి,ఎండీ జరీనా,అరణ్య రెడ్డి,పిట్టల ధనలక్ష్మి,ఆఫీస్ సెక్రటరీ సంపత్ రెడ్డి,మీడియా కన్వీనర్ తిరుపతి నాయక్,బి జే వై ఎం నాయకులు, ఇతర జిల్లా నాయకులు మరియు అనేక మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో మొక్క నాటిన వన ప్రేమికుడు నల్గొండ సమ్మయ్య



**తొలి అక్షరం/ నెక్కొండ ఏప్రిల్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంట గ్రామంలోని శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో గౌడ కుల సంఘ పెద్దలు పులి నవీన్ గౌడ్ వారి ఆధ్వర్యంలో వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ కుల సంఘ పెద్దలు పులి నవీన్ గౌడ్ గారు మాట్లాడుతూ పశు వైద్యం మూగజీవులకు సేవాభావంతో ముందుకు వెళుతూ ప్రవృత్తి మొక్క నాటడం ఎన్నుకొని పర్యావరణం పరిరక్షణ కొరకు ప్రజలకు పశు వులకు పక్షులకు గూడు నీడ మంచి వాతావరణం అందించడానికి తన వంతు కృషి వృక్షో రక్షతి రక్షితః నినాదంతో పాటు పడుతున్న సమ్మయ్య సేవ గ్రేట్ అన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జాతీయ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ ఈరోజు శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం లో కొన్ని మొక్కలు మర్రి వేప రావి మారేడు అల్లనేరేడు నందివర్ధన్ మొక్కలను నాటించడం జరిగింది. మనం నాటిన ఈ మొక్కలకు నీళ్లు పోసి బ్రతికిస్తే అవి మనల్ని రక్షిస్తాయన్నారు. నాటిన ఈ మొక్కలు భవిష్యత్ తరాలకు మహా వృక్షాలు కావాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కోయడ ప్రశాంత్ గౌడ్ వడ్లకొండ శ్రీనివాస్ గౌడ్ బొమ్మగాని రాజు గౌడ్ మడుగురి గోవర్ధన్ గౌడ్ గాడి పెల్లి రాజు గౌడ్ మేరుగు కుమార్ స్వామి గౌడ్ మడుగూరు రమేష్ గౌడ్ కోయడ రాంబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వేశారు బాగుంది, కాంక్రీట్ సైడ్ వాల్స్ మరిచారు






**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చంద్రుగొండ గ్రామానికి వెళ్లే రోడ్డు ఎక్స్ రోడ్డు నర్సంపేట రోడ్డు నుండి చంద్రుగొండ కు గల తారు రోడ్డు మరమ్మత్తు చాలా బాగుంది. కానీ రోడ్డు కు ఇరు ప్రక్కల ఉన్న వ్యవసాయ భావిలకు మాత్రం కాంక్రీట్ సైడ్ వాల్స్ నిర్మించడం మరిచారు. రోడ్డు చాలా బాగుంది, ఇరుపక్కల ఉన్న బావులకు మాత్రం సైడ్ వాల్సు నిర్మించడంపై ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. చంద్రుగొండ నుండి నెక్కొండకు వెళ్లే దారిలో దాదాపు నాలుగు ఉన్నాయి. మొదటిది బోళ్ల రామయ్య సమ్మక్క వ్యవసాయ బావి, రెండవది పోకల మల్లేశం వ్యవసాయ బావి, మూడోది రోడ్డు పక్కనే అతి ప్రమాదంగా ఉన్న ఎరుకల మల్లయ్య, మామిడి చెట్టు వ్యవసాయ బావి, చివరగా మిషన్ భగీరథ పైప్లైన్ గేటు వాలు మూల మీదనే ఉంది ఆ పక్కనే వ్యవసాయ భావి ఎర్ర బోతుల దేవేందర్ బావి రోడ్డు ఇరుపక్కల,చాలా ప్రమాదకరంగా ఉన్నందున ప్రయాణికులు రాత్రిపూట చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రమాదం పొంచి ఉన్నదని తెలిసిన నిర్లక్ష్యం వీడి సైడ్ వాల్స్ నిర్మించాలని, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి దగ్గర్లో ఉండి మేజర్ గ్రామపంచాయతీ కావున అధికారులు, రాజకీయ నాయకులు కాంట్రాక్టర్లు పట్టించుకోని త్వరితగతిన సైడ్ వాల్స్ నిర్మిస్తే బాగుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు. అదేవిధంగా అకాల వర్షానికి కల్వర్టు దగ్గర మోరి దగ్గర నుండి తారు రోడ్డు కొట్టుకుపోయింది. గత ఆరు నెలలుగా రోడ్డు అదే విధంగా ఉండి ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.దానిని కూడా మరమ్మతు చేస్తే బాగుంటుందని ప్రజలు వాపోతున్నారు.

# శిదిలావస్థకు చేరిన అసిఫ్ నగర్ కాలువ కట్టను మరమ్మత్తు చేయాలి

- గుర్రపు డెక్క ఆకును తొలగించి రైతుల సమస్యను పరిష్కరించాలి
- సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం




**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 19:** మునిపంపుల గ్రామ పరిధి అసిఫ్ నహర్ కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్క ఆకును తొలగించి శిథిలావస్థకు చేరిన కాల్వకట్టను మరమ్మత్తులు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి, గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పోరుయాత్రలో భాగంగా గ్రామ నాయకత్వంతో కలిసి అసిఫ్ నగర్ (రాచకాల్వను) పరిశీలన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి నిరాటంకంగా మూసి నీరు వస్తుండడంతో తూటీకూర,గుర్రపుడెక్కాకు చెత్త అపరిస్కృతంగా చెట్లు పెరిగి నీరు వెళ్లకుండా సమీప పొలాల మీదుగా పోవడంతో అనేక మంది రైతులు పంటలను పడవా పెట్టుకోవడం జరిగిందని అన్నారు. కింది పొలాలు జాలుబట్టిపోయి దున్నడానికి, వరి చేను కోయడానికి చాలా ఇబ్బందికరంగా మారుతుందని అన్నారు. అధిక వర్షాలు సంభవించినప్పుడు గ్రామం మీదుగా రాచకాలువ నీరు కట్టమీద నుండి పొరలి ప్రమాదకరంగా మారుతుందని పలు సందర్భాల్లో కట్ట తెగి పంట పొలాలు నష్టం జరిగిందని అన్నారు.రైతుల పోరాటంతో నీటిని కొంత మేరకు ఆపడం జరిగింది కానీ ఇదే సందర్భంలో వెంటనే కాల్వలో పేరుకుపోయిన ఆకును తొలగించాలని. కట్టకు విరిగా పెరిగిన కంపచెట్లను తొలగించాలని మరమ్మతులకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వేలాది ఎకరాలకు సాగునీరు అందించే ప్రధాన నీటి వనరు ఆసిఫ్ నగర్ కాలువ అని తీవ్రమైన సమస్యను ప్రభుత్వ అధికార యంత్రాంగం వెంటనే చొరవ తీసుకొని పరిష్కారం చేయాలని లేని పక్షంలో రైతులను కూడగట్టి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని తెలియజేశారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు తలుపునూరి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి తాళ్లపల్లి జితేందర్,వార్డు సభ్యులు గంటెపాక శ్రీను, బూడిద నర్మదనర్సింహా, నాయకులు తొలుపునూరి చంద్ర శేఖర్, శివకుమార్, మేడి ముకుంద,ఎండి మైనొద్దీన్, ఉంద్రాతి నరసింహ, బూడిద బిక్షం గునుగుంట్ల సత్యనారాయణ, మేడి భాషయ్య, గంటెపాక చిన్న ముత్యాలు,గంటెపాక శ్రీకృష్ణ,కనుకుంట్ల ఉపేందర్, పోగుల ఉపేందర్, బొడ్డుపల్లి ఉపేందర్, జంపాల మహేష్, బోనగిరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రపాలనగరంను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

**శిథిలావస్థకు చేరిన చెరువుతోములను మరమ్మత్తు చేయాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**





**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 19:** చారిత్రత్మాక గ్రామమైన ఇంద్రపాలనగరంను పర్యాటక కేంద్రంగా మార్చి శిథిలావస్థకు చేరిన చెరువు తూములను మరమ్మత్తు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం పోరుయాత్రలో భాగంగా ఇంద్రపాలనగరంలో గ్రామ శాఖ నాయకత్వంతో కలిసి పలు సమస్యలను పరిశీలన చేయడం జరిగింది. మాట్లాడుతూ క్రీ.శ ఆరవ శతాబ్దంలో విష్ణుకుండ్యుల రాజధానిగా చేసుకొని పాలించిన చారిత్రాత్మక ప్రదేశం నేడు నిరాధారణకు గురై పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా నెలకొన్నదని అన్నారు. నాలుగు దశబ్దాలుగా ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి హయాం నుండి ఇంద్రపాలనగరంను పర్యాటక కేంద్రంగా మారుస్తామని హామీ ఇస్తూ అమలుకు నోచుకోకుండా పోతుందని ఇతర ప్రాంతాల నుండి పర్యాటకులు వస్తే కనీసం మంచినీటి సౌకర్యం కూడా లేదని వాపోయారు. నాటి పురాతన ప్రతిమలన్నీ శిథిలమై గుర్తుతెలియని వ్యక్తుల తవ్వకాలతో ధ్వంసమైపోతున్నా యని పురావస్తు శాఖ చొరవ తీసుకొని వీటిని పరిరక్షించి, పర్యారకులకు కాటేజీలు ఏర్పాటు చేసి గ్రామానికి రెవిన్యూ పెంచాలని ప్రభుత్వం వెంటనే పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి సౌకర్యాలు కల్పించాలని అదేవిధంగా శిధిలావస్థకు చేరిన చెరువు తూములను వెంటనే మరమ్మత్తు చేయాలని గత కాలం నుండి ప్రమాదకరంగా ఉండి ఇద్దరు మరణించడం జరిగిందని చెరువుకు ప్రధాన తోము కావడంతో రైతులు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మరమ్మతులు చేసి వెంటనే సమస్య పరిష్కరించాలని అన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై అధికారులు ప్రత్యేక చొరవ చూపించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య,మండల కమిటీ సభ్యులు మీర్ ఖాజా అలీ, శాఖ కార్యదర్శి గన్నెబోయిన శ్రీనివాస్, కొంగరి నర్సింహా, నాయకులు కొమ్మగోని అశోక్, భువనగిరి అశోక్, నాగు నర్సింహా, రాదారపు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఏఎంసీ చైర్మన్ నల్ల అండాలు

**తొలి అక్షరం/కొడకండ్ల ఏప్రిల్ 19:** రైతుల ఆర్థికాభివృద్ధి సాధించడమే ప్రజా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల అండాలు పేర్కొన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం కొడకండ్ల మండలంలోని రామన్నగూడెం, బోడోనికుంటా తండా, సి.ఎం తండా, నీలి బండా తండా, మరియు కడగుట్ట తండాలలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, సన్న రకం వడ్లకు క్వింటాకు రూ. 500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. అలాగే ఏ-గ్రేడ్ ధాన్యానికి రూ. 2389, బి-గ్రేడ్ ధాన్యానికి రూ. 2369 మద్దతు ధర చెల్లిస్తున్నామని వివరించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బంది కలగకుండా తగినన్ని బస్తాలు, తార్పాలిన్లు, ధాన్యం పట్టే యంత్రాలు మరియు తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్, ఏఎంసీ డైరెక్టర్ నామాల ఈదాయ్య, సర్పంచ్‌లు యాకోబు నాయక్, రవీందర్ నాయక్, తుకారం నాయక్, రాకేష్ నాయక్, కడగుట్ట తండా సర్పంచ్ యాకూబ్ నాయక్, యూత్ నాయకులు, మహిళా సంఘాల సభ్యులు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# హనుమకొండ పేరు గర్వంగా వినిపించేలా పనిచేస్తా...

### క్రీడా రంగానికి అంకితభావానికి ఘన సత్కారం

### ఉద్వేగాల నడుమ అశోక్ కుమార్‌కు వీడ్కోలు

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ జిల్లా యువజన క్రీడా అధికారి గుగులోతు అశోక్ కుమార్ డిప్యూటీ డైరెక్టర్‌గా పదోన్నతి పొంది హైదరాబాదుకు బదిలీ అవుతున్న సందర్భంగా,హనుమకొండ జే ఎన్ ఎస్ స్టేడియం భావోద్వేగాలతో నిండిపోయింది.ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికేందుకు నిర్వహించిన సమావేశం క్రీడా కుటుంబం ఏకతాటిపై నిలిచిన అరుదైన వేడుకగా మారింది క్రీడాకారులు,కోచ్‌లు,సహచర అధికారులు పెద్ద సంఖ్యలో హాజరై అశోక్ కుమార్ సేవలను కొనియాడుతూ ఆయనకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు అజీజ్ ఖాన్,నిట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ...అశోక్ కుమార్ కేవలం ఒక అధికారి మాత్రమే కాదని,క్రీడాకారులలో నమ్మకం నింపిన మార్గదర్శకుడని అన్నారు.ఆయన నాయకత్వంలో జిల్లాలో క్రీడా సంస్కృతి కొత్త ఊపందుకుందని,గ్రామీణ స్థాయిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడంలో కీలక పాత్ర పోషించారని వివరించారు."క్రీడలంటే ఆసక్తి ఉండాలి,అవకాశం కల్పించాలి" అనే ధ్యేయంతో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.పదోన్నతి పొందిన అశోక్ కుమార్ తన ప్రసంగంలో భావోద్వేగానికి లోనయ్యారు.హనుమకొండ తనకు కేవలం విధి స్థలం మాత్రమే కాకుండా ఒక కుటుంబంలా మారిందని అన్నారు. "నేను సాధించిన ప్రతి విజయంలో మీ అందరి సహకారం ఉంది.ఈ నేల నాకు ఎంతో నేర్పింది" అని పేర్కొన్నారు. భవిష్యత్తులో డిప్యూటీ డైరెక్టర్‌గా మరింత బాధ్యతతో పనిచేసి క్రీడలకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు.హనుమకొండ జే ఎన్ ఎస్ స్టేడియంలో నిర్వహించిన వీడ్కోలు సభలో గుగులోతు అశోక్ కుమార్ ఉద్వేగభరితంగా మాట్లాడారు.తన సేవా కాలాన్ని గుర్తుచేసుకుంటూ పలుమార్లు భావోద్వేగానికి లోనయ్యారు."హనుమకొండ నాకు ఉద్యోగ స్థలం మాత్రమే కాదుడ నా జీవితాన్ని మలిచిన కుటుంబం. ఇక్కడి క్రీడాకారులు,కోచ్‌లు,సహచరులు ఇచ్చిన ప్రేమ,సహకారం లేకపోతే నేను ఈ స్థాయికి రావడం సాధ్యం కాదు" అని అన్నారు.ప్రతి గ్రామంలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలనే లక్ష్యంతో పనిచేశానని,ఆ ప్రయాణంలో ఎన్నో మధురమైన అనుభవాలు సొంతమయ్యాయని గుర్తు చేసుకున్నారు."జిల్లాలో ఒక చిన్న క్రీడాకారుడు జాతీయ స్థాయికి ఎదిగినప్పుడు నాకు కలిగే ఆనందం మాటల్లో చెప్పలేను.వాళ్ల విజయం నా విజయం" అంటూ ఆయన కళ్లలో ఆనందంతో పాటు విడిపోవాల్సిన బాధ కనిపించింది. "ఇక్కడి నుంచి వెళ్లిపోతున్నాడ నా మనసు మాత్రం ఎప్పటికీ హనుమకొండతోనే ఉంటుంది" అని చెప్పడంతో సభలో భావోద్వేగ వాతావరణం నెలకొంది.తన పదోన్నతి గురించి మాట్లాడుతూ, "ఇది నా ఒక్కరి విజయమేమీ కాదుడ ఇది మనందరి విజయం.మీరు నాపై ఉంచిన నమ్మకమే నన్ను ఈ స్థాయికి తీసుకువచ్చింది" అని కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో డిప్యూటీ డైరెక్టర్‌గా మరింత బాధ్యతతో పని చేసి క్రీడలకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు.నేను ఎక్కడ ఉన్నాడ హనుమకొండ పేరు గర్వంగా వినిపించేలా పనిచేస్తాను"అంటూ భావోద్వేగంగా తన ప్రసంగాన్ని ముగించారు.ఈ సందర్భంగా పలువురు క్రీడా సంఘాల ప్రతినిధులు,కోచ్‌లు అశోక్ కుమార్ సేవలను గుర్తుచేసుకుంటూ ప్రసంగించారు.ఆయన ప్రోత్సాహంతో జాతీయ స్థాయికి ఎదిగిన క్రీడాకారుల కథలు సభలో ప్రస్తావనకు వచ్చాయి.అనంతరం శాలువాలతో సత్కరించి స్మృతిచిహ్నాలు అందజేశారు.క్రీడాకారుల కళ్లలో ఆనందం,విడిపోవాల్సిన బాధ కలిసిన క్షణాలు సభను మరింత భావోద్వేగభరితంగా మార్చాయి. మొత్తానికి,అశోక్ కుమార్ వీడ్కోలు కార్యక్రమం ఒక అధికారికి ఇచ్చిన సన్మానం మాత్రమే కాదు,క్రీడల పట్ల ఆయన చూపిన అంకితభావానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచింది.ఆయన కొత్త బాధ్యతల్లో మరింత విజయాలు సాధించాలని అందరూ ఆకాంక్షిస్తూ,గర్వంతో వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరీ అధికారి శ్రీనివాస్,ఇండస్ట్రీ జీఎం నవీన్ కుమార్,అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి,హ్యాండ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి పవన్ కుమార్,రెస్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కరీం,నిట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డాక్టర్ రవికుమార్,వివిధ క్రీడా సంఘాల బాధ్యులు రమేష్ రెడ్డి,శ్యాం,రాజేందర్,రాజలింగం,యాది రెడ్డి,సృజన్,వెంకటస్వామి,లిల్లీ ఫ్లోరెన్స్,ఆయుబ్ ఖాన్,ప్రభాకర్





రెడ్డి,నాయకులు సతీష్,లక్ష్మణ్,క్రీడా సంఘాల ప్రతినిధులు,ఫిజికల్ డైరెక్టర్లు,కోచ్ లు,పీఈటీ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# దీదీశ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

### జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు

### పాల్గొన్న సిరికొండ మధుసూదనాచారి,డా.త్రిమూర్తుల గౌరి శంకర్,డా.వేములవాడ మదన్మోహన్

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన వరంగల్ మహానగరంలో స్వయం వ్యక్తమై దర్శింపవచ్చిన భక్తుల పాలిట కోరిన కోర్కెలకు కొంగు బంగారమగుచూ పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళీ దేవస్థానంలో 19-04-202 ఆదివారం నుండి 30-04-2026 గురువారం వరకు అత్యంత వైభవోపేతంగా నిర్వహింపబడే శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలకు (19-04-2026 ఆదివారం) అంకురార్పణ జరిగినది. ఉదయం గంవ 4-00లకు అమ్మవారికి నిత్యాహ్నికం నిర్వహించిన పిమ్మట ఆలయ అర్చకులు అమ్మవారికి ఉత్సవాంగీకార ప్రార్థన జరిపారు.అనుజ్ఞ లభించిన వెంటనే అమ్మవారికి బ్రహ్మోత్సవ కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా గణపతి పూజ,పుణ్యహవాచనం,నాంది,ఇడాహవాచనం,బ్రహ్మకూర్చహెమం ,పంచగవ్య ప్రాశన,ఋత్విగ్వరణం,మధుపర్కవిధి జరిపి వాస్తుయాగం,పర్యగ్నికరణం, మృత్సంగ్రహణం, ధ్వజాధివాస కార్యక్రమాలు నిర్వహించి ఉదయం గణపతి సేవను,సాయంకాలం శ్రీ సుబ్రహ్మణ్య సేవ నిర్వహించి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిపారు.ఈ బ్రహ్మోత్సవాలను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు.అనంతరం దేవాలయ ప్రాంగణంలో ఎండ లేకుండా నీడనిచ్చే విధంగా శాశ్వత ప్రాతిపదికపై భక్తుల సౌకర్యార్థం తెలంగాణా శాసనమండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి 10 లక్షల రూపాయల విరాళంతో నిర్మాణం జరిపిన జర్మన్ పెండాల్స్ రిబ్బన్ కట్ చేసి ఆవిష్కరించారు.అటు పిమ్మట దేవాలయ ధర్మకర్తల మండలి కార్యాలయమును కూడా ఎం.ఎల్.ఏ ప్రారంభించారు.తదుపరి ప్రతిసరబంధం,ఉదకశాంతి నిర్వహించి రక్షోఘ్న హెమం అనంతరం బ్రహ్మోత్సవ అంకురార్పణ జరిపి సాయంతన పూజ నిర్వహించడంతో కార్యక్రమం పూర్తయింది.ఈ అంకురార్పణ కార్యక్రమానికి వరంగల్ ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం వారు ఉభయ దాతలుగా వ్యవహరించారు.తెలంగాణా తొలి సభాపతి శాసనమండలి ప్రతిపక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి,తెలుగు విశ్వవిద్యాలయ మాజీ రిజిస్ట్రార్ డా.త్రిమూర్తుల గౌరి శంకర్,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు డావేములవాడ మదన్మోహన్ ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఆలయానికి విచ్చేసిన విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు వందలాదిగా చొల్లేటి కృష్ణమాచారి నేతృత్వంలో మేళతాళాలతో పట్టుచీరలు,పూజాద్రవ్యాలు అమ్మవారికి విశ్వబ్రాహ్మణ మహిళా సమాజం పెద్ద ఎత్తున తరలివచ్చి సమర్పించి పూజాదికములు నిర్వహింపజేశారు.గణపతి సేవను వరంగల్ ఉమ్మడి జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం వారు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్వబ్రాహ్మణ సంఘం ప్రముఖులలో పెందోట సురేష్ కుమార్,డా.పొడిశెట్టి విష్ణువర్ధన్,బండ్లోజు నర్సింహాచారి,శ్రీరామోజు నాగసోమేశ్వర్,మండలోజు జగన్,బొజ్జా రవీందర్ రావు,కొక్కొండ రాజేంద్రప్రసాద్,సిద్దోజు వీరన్న, గజ్జెల వీరన్న,వీణవంక సదానందం,ఆరోజు సురేందర్, రాంబాబు,గుగ్గిళ్ళ శశిరేఖ,చెంగెల్లి హేమలత,భారతి,బెజ్జంకి పూర్ణాచారి,రాధాకృష్ణ,శ్రీనివాసచారి,సదాశివుడు,అద్దంకి నాగేశ్వర్రావు,హైకోర్టు న్యాయవాదులు పెందోట శ్రీనివాస చారి,మదుపు సత్యనారాయణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చిలుకూరి లక్ష్మి రామాచారి,రాష్ట్ర నాయకులు యశోద,పుష్పలీల తదితరులు పాల్గొన్నారు.సాయంకాలం సుబ్రహ్మణ్య సేవ ప్రముఖ న్యాయవాది మాతంగి రమేష్- డా.కృష్ణవేణి దంపతులు,గోవిందు నాగరాజు--శ్యామల దంపతుల సౌజన్యంతో మాదిగ కులస్తులు నిర్వహించారు.ఆలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు,పెండాల్స్,చల్లటి త్రాగునీరు,మజ్జిగ,ఉచిత ప్రసాద వితరణ తదితర ఏర్పాట్లు చేయబడ్డాయి.ఏర్పాట్ల ప్రగతిని ఆలయ కార్యనిర్వహణాధికారి & అసిస్టెంట్ కమీషనర్ రామల సునీత పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు.వేలాదిగా అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులకు ధర్మకర్తలు తగు ఏర్పాట్లు చేశారు.ఉదయం 11-00 గం లకు ధ్వజారోహణ కార్యక్రమంతో 10 రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలు ప్రారంభమౌతాయని యావన్మంది భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవ్వాలనిఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు.







---

# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 25న మోడల్ ఎంసెట్,నీట్ పరీక్షలు



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ఏప్రిల్ 25న హనుమకొండ జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడే మోడల్ ఎంసెట్,నీట్ పరీక్షలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ పిలుపునిచ్చారు.అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎ ఐ ఎస్ ఎఫ్) హనుమకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ...ఏప్రిల్ 25న జిల్లా వ్యాప్తంగా మోడల్ ఎంసెట్,నీట్ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మోడల్ ఎంసెట్,నీట్ పరీక్షల ప్రాముఖ్యతను వివరించి,ఎన్రోల్మెంట్ చేపట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...గత 20 సంవత్సరాలుగా ఎ ఐ ఎస్ ఎఫ్ మోడల్ టెస్టులను నిర్వహిస్తోందని,ఈ ప్రశ్నాపత్రాలు తెలంగాణ రాష్ట్రంలోని నిపుణులచే రూపొందించబడుతున్నాయని చెప్పారు.ఈ మోడల్ పరీక్షలు విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని పెంపొందించడంలో,పోటీ ప్రపంచంలో ఒత్తిడిని తట్టుకుని సృజనాత్మకతతో,భయాందోళనలు లేకుండా పరీక్షలు రాయడంలో ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.కావున జిల్లావ్యాప్తంగా విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.పరీక్ష రుసుము రూ.100/- మాత్రమే.ఏప్రిల్ 25న జరిగే మోడల్ ఎంసెట్,నీట్ పరీక్షలకు హాజరుకావాలనుకునే విద్యార్థులు క్రింది నంబర్లను సంప్రదించి తమ పేర్లు నమోదు చేసుకోవచ్చునని,సంప్రదించవలసిన వారు:ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు: ఊట్కూరి ప్రణీత్ గౌడ్ 86867 27298జిల్లా కార్యదర్శి: భాషబోయిన సంతోష్ 8106551545కేయూ కార్యదర్శి: బొజ్జ జ్యోతి 63002 27431జిల్లా ఉపాధ్యక్షులు: జక్కుల భాను ప్రసాద్ 93925 83881 జిల్లా ఉపాధ్యక్షులు: శ్రీపతి వినయ్ 83746 88740 జిల్లా సహాయ కార్యదర్శి: బండి లావణ్య 81792 27993 ఆసక్తి గల విద్యార్థులు పై నంబర్లను సంప్రదించి ఎన్రోల్మెంట్ చేసుకోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను,జిల్లా సమితి సభ్యులు రాజు తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రభుత్వ కాలి స్థలంలో పూల మొక్కల నాటడానికి శుభ్రం

### - చంద్రుగొండ సర్పంచ్ బక్కి కవిత- అశోక్



**తొలి అక్షరం/ నెక్కొండ ఏప్రిల్ 19:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చంద్రుగొండ గ్రామ పంచాయతీలో గల బీసీ సంఘపు భవనశీ వెనుక గల బీసీ సంఘం ఖాళీ ప్రభుత్వ స్థలంలో పూల వనాన్ని ఏర్పాటు చేయుటకు గత కొన్ని సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్తను తొలగించి,శుభ్రం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో చంద్రుగొండ గ్రామ పంచాయతీ సర్పంచ్ బక్కి కవిత- అశోక్ ,గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు,బీసీ సంఘం సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



---

# అనారోగ్యంతో ఉన్న కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుట్టయ్య ఎమ్మెల్యే మురళి నాయక్ పరామర్శ

- నైనాల గ్రామంలోని గుట్టయ్య స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న డాక్టర్ మురళి నాయక్
- పార్టీకి వెన్నెముక లాంటి సీనియర్ నేతలకు కాంగ్రెస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది: ఎమ్మెల్యే భరోసా



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ ఏప్రిల్ 18:** నెల్లికుదురు మండలం కేంద్రంలోని నేనాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ పెరమాండ్ల గుట్టయ్య ఇటీవల అనారోగ్యానికి గురైన నేపథ్యంలో, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ వారిని పరామర్శించారు. ఆదివారం నైనాల గ్రామంలోని గుట్టయ్య స్వగృహానికి చేరుకున్న ఎమ్మెల్యే, వారి యోగక్షేమాలను ఆత్మీయంగా అడిగి తెలుసుకున్నారు.వైద్యుడైన ఎమ్మెల్యే మురళి నాయక్ గుట్టయ్య చికిత్స వివరాలను, ప్రస్తుత ఆరోగ్య స్థితిని నిశితంగా పరిశీలించి.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. "గుట్టయ్య గారు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పని చేస్తున్న నిబద్ధత గల నాయకులని, ముఖ్యంగా రైతు సమస్యలపై ఆయనకు ఉన్న అవగాహన పార్టీకి ఎంతో మేలు చేస్తుందని" కొనియాడారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి కాంగ్రెస్ ప్రభుత్వం మరియు తాను వ్యక్తిగతంగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామీ ఇచ్చారు.చికిత్స విషయంలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని గుట్టయ్య కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సూచించారు. సరైన విశ్రాంతి తీసుకుంటూ ఆరోగ్య నియమాలను పాటించాలని కోరారు. ఎమ్మెల్యే పలకరింపు పట్ల గుట్టయ్య మరియు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మద్ది రాజేష్, వెన్నెం క్రాంతి రెడ్డి, ఆకుతోట సతీష్, నల్లగుట్ట తండా సర్పంచ్ హేమలత శ్రీనివాస్ మరియు పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారతదేశంలోమహిళా రిజర్వేషన్లకు బీజం వేసింది కాంగ్రెస్ పార్టీయే...

### స్థానిక సంస్థల్లో 33% రిజర్వేషన్లు కల్పించి లక్షలాది మంది

### మహిళలను రాజకీయాల్లోకి తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీదే



**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** డి సి సి కార్యాలయంలో ఎంపీ కడియం కావ్య అధ్యక్షతన,డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పత్రికా సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా టి పి సి సి మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి,కె.ఆర్.నాగరాజు,నగర మేయర్ గుండు సుధారాణి,కార్పొరేటర్లు వివిధ అనుబంధ సంఘాల చైర్మన్లు,మహిళా నాయకురాలులు పాల్గొన్నారు. ఎ ఐ సి సి ప్రధాన కార్యదర్శి కే.సీ. వేణుగోపాల్,టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో గత కొన్ని రోజులుగా భారతీయ జనతా పార్టీ (బి జె పి) సోషల్ మీడియాలో ఇతర వేదికల ద్వారా కాంగ్రెస్ పార్టీపై ఒక కుట్ర పూరితమైన,అబద్ధపు ప్రచారాన్ని సాగిస్తోందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ మహిళా వ్యతిరేకి అని, పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకుందని బీజేపీ చేస్తున్న ప్రచారం కేవలం ప్రజలను తప్పుదోవ పట్టించడానికేనని,వాస్తవాలను ప్రజల ముందు ఉంచుతున్నానని అన్నారు.ఈ సందర్భంగా ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ...భారతదేశంలోమహిళా రిజర్వేషన్లకు బీజం వేసింది కాంగ్రెస్ పార్టీయేనని,స్థానిక సంస్థల్లో 33% రిజర్వేషన్లు కల్పించి లక్షలాది మంది మహిళలను రాజకీయాల్లోకి తీసుకువచ్చిన ఘనత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీదే అన్నారు.బీజేపీ చెబుతున్నట్లుగా కాంగ్రెస్ బిల్లును అడ్డుకోలేదు. వాస్తవానికి 2023లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఏకగ్రీవంగా ఆమోదం పొందింది. ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ప్రకటించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.బిల్లు ఆమోదం పొందినా,2024 ఎన్నికల ముందే అమలు చేయకుండా 'జనగణన' &'నియోజకవర్గాల పునర్విభజన' పేరుతో బీజేపీ కాలయాపన చేస్తోంది.ఇది మహిళలను మోసం చేయడం కాదా? అని ప్రశ్నించారు.బీజేపీ చేస్తున్న ఈ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు,మహిళా రిజర్వేషన్ బిల్లుపై వాస్తవాలను గ్రామ గ్రామాన వివరించేందుకు మన పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య అధ్యక్షతన జిల్లా వ్యాప్తంగా భారీ కార్యక్రమాలను చేపట్టబోతున్నామని,ఈ పోరాటంలో టి పి సి సి మహిళా అధ్యక్షురాలు,జిల్లా ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేలు, అనబంధ సంఘాల చైర్మన్లు,మహిళా నాయకురాళ్లం దరూ ప్రత్యక్షంగా పాల్గొంటారని తెలిపారు.మహిళా సాధికారతకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుంది.బీజేపీ చేసే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని జిల్లా ప్రజలను కోరుతున్నామని అన్నారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా గోపాల్ రెడ్డి నగర్ రాజీవ్ ఎన్‌క్లేవ్‌లో యూజీడీ పనుల ప్రారంభోత్సవం



**తొలి అక్షరం/కాప్రా ఏప్రిల్ 19 :** కాప్రా డివిజన్ పరిధిలోని గోపాల్ రెడ్డి నగర్ రాజీవ్ ఎన్‌క్లేవ్ ప్రాంతంలో 1,32,00,000 వ్యయంతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా ఘనంగా ప్రారంభించారు. ఈ పనులు ఇంకా పూర్తికాని దశలో ఉండగా, ప్రాంత అభివృద్ధి దిశగా ఇది ఒక కీలక ప్రారంభంగా నిలిచింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రత మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం అచంచలంగా కట్టుబడి ఉందని తెలిపారు. ప్రతి కాలనీలో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇటువంటి అభివృద్ధి పనుల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బైరి నవీన్ గౌడ్, వాటర్ వర్క్స్ జనరల్ మేనేజర్ అప్పలనాయుడు, డిప్యూటీ జనరల్ మేనేజర్ హర్షిత రెడ్డి, అసిస్టెంట్ ఇంజినీర్ అమర్‌నాథ్ పాల్గొన్నారు. అలాగే కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు బద్రుద్దీన్, ఇంద్రయ్య, గిల్బర్ట్, మల్లా రెడ్డి, మహేష్, భాస్కర్ గౌడ్, గణేష్, సరోజ, శ్రీనివాస్, లింగారెడ్డి, శివలింగం, కృష్ణగౌడ్, శ్రీకాంత్ గౌడ్, సీను, మోహన్, దివ్యలత తదితరులు పాల్గొన్నారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రాంతంలో పారిశుద్ధ్య సదుపాయాలు మెరుగుపడి, ప్రజలకు దీర్ఘకాలిక ఉపశమనం లభించనుందని అధికారులు తెలిపారు.

# జ్యోతి నగర్‌లో ఘనంగా హిందూ సమ్మేళనం...








**తొలి అక్షరం/కరీంనగర్, ఏప్రిల్19:** కరీంనగర్ హిందూ సమ్మేళన సమితి (జ్యోతి నగర్ ) ఆధ్వర్యంలో ఆదివారం రోజున నిర్వహించిన హిందూ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సమ్మేళన కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ సి.ఏ నిరంజనా చారి మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ వందేళ్లుగా దేశాహితం కోసం, హిందూ ధర్మ , సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ కోసం పనిచేస్తుందన్నారు. సంఘ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆర్ఎస్ఎస్ పిలుపునిచ్చిన మేరకు హిందూ సమ్మేళనాలు విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు.ఆర్ఎస్ఎస్ నేడు శతాబ్ది ఉత్సవాలలో భాగంగా పంచ పరివర్తన్ కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు. ముఖ్యంగా సామాజిక సమరత, పర్యావరణ పరిరక్షణ, కుటుంబ ప్రబోధన్, స్వదేశీ ఆచరణ, పౌర బాధ్యత నియమాలు అనే ఐదు అంశాల ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రస్తుతం హిందూ సమ్మేళనాలు హిందూ సమాజం ఐక్యతతో కొనసాగాలనే ఉద్దేశంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రధానంగాసమాజంలో కులాల పేరుతో పెరుగుతున్న విభజన తో హిందువులకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, హిందూ సమాజం ఐక్యంగా ఉన్నప్పుడే దేశం, ధర్మం సుస్థిరంగా ఉంటుందన్నారు. ఐకమత్యత లేని కారణంగా నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. హిందువులు ఐక్యంగా, సంఘటితశక్తిగా మారాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. హిందూ ధర్మం ఎంతో గొప్పదని,. సనాతన ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రతి ఒక్కరు దేశభక్తి, జాతీయభావం పెంపొందించుకోవాలని సూచించారు. చిన్మయ మిషన్ ఆచార్యులు బ్రహ్మచారి అక్షయ చైతన్య, సినీనటి, కల్చరల్ ఆక్టివిస్ట్ పూనమ్ కౌర్, తెలంగాణ పద్యసారస్యత పీఠం అధ్యక్షులు భాను ప్రకాష్ లు మాట్లాడుతూ హిందూ ధర్మం ఎంతో పురాతనమైనదని, హిందూ ధర్మం విశిష్టమైన చరిత్ర కలిగి ఉందన్నారు. హిందూ ధర్మాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. సనాత ధర్మ పరిరక్షణ మనందరికీ శ్రీరామరక్ష లాంటిదన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి నగర్ హిందూ సమ్మేళన ఉత్సవ సమితి కమిటీ బాధ్యులు, జ్యోతి నగర్ బస్తి ప్రముఖులు, హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ రద్దుపై కాంగ్రెస్ సర్కార్ వెంటనే ప్రకటన చేయాలి..

### - ప్రజల గోడు ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోవడం లేదనీ, పట్నాలు వేసి దేవుణ్ణి వేడుకునే స్థితి రావడం బాధాకరం...

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు..







**తొలి అక్షరం/హుజూరాబాద్,ఏప్రిల్19:** హుజురాబాద్ రూరల్ మండలం సిర్సపల్లి శివారులో డంపింగ్ యార్డు ఏర్పాటు నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, వెంటనే డంపింగ్ యార్డ్ రద్దు చేస్తున్నామనే ప్రకటన చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డ్ రద్దు కోసం జేఏసీ ఆధ్వర్యంలో గత నెల రోజులుగా జరుగుతున్న ఆందోళన , నిరసనకార్యక్రమాలలో భాగంగా స్థానిక గ్రామాల ప్రజలు డంపింగ్ యార్డ్ భారీ నుండి మమ్మల్ని కాపాడాలని భగవంతుని వేడుకుంటూ ఐయినవోలు మల్లన్న పట్నాలు వేశారు.మల్లన్న పట్నాలు వేసిన సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి హాజరై మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెల రోజులుగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు వద్దని ప్రజలు రోడ్డెక్కి మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదన్నారు. డంపింగ్ యార్డ్ రద్దు కోసం జేఏసీ ఆధ్వర్యంలో ప్రతిరోజు అనేక ఆందోళన నిరసన కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం డంపింగ్ యార్డ్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా, రద్దు చేసేలా ప్రకటన చేయాలని ప్రజలంతా మూకుమ్మడిగా దేవుని వేడుకుంటూ పట్నాలు వేసే దయనీయ పరిస్థితి రావడం దురదృష్టకరమన్నారు.ప్రశాంతంగా ఉన్న హుజురాబాద్ ప్రాంతంలో కాంగ్రెస్ ప్రభుత్వం డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని తీసుకువచ్చి అశాంతి, అలజడిని సృష్టించిందని ఆయన ఈ సందర్భంగా మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని మార్చుకొని ,డంపింగ్ యార్డ్ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ఆ దిశగా వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం డంపింగ్ యార్డ్ రద్దు ప్రకటన చేయాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి మండల పట్టణ అధ్యక్షులు పారుపల్లి కొండాల్ రెడ్డి తూర్పాటి రాజు కౌన్సిలర్ పంజాల మనోజ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు నాయకులు పైళ్ల వెంకట్ రెడ్డి యాంసాని శశిధర్ నరాల రాజశకర్ సబ్బ.

# కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో SIR2026 ఓరియెంటేషన్ & ట్రైనింగ్ విజయవంతం..










**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 19:** కరీంనగర్ నగరంలోని డీసీసీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన SIR (Special Intensive Revision 2026) ఓరియెంటేషన్ & ట్రైనింగ్ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా హాజరై శిక్షణలో పాల్గొన్నారు.జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి డీసీసీ కరీంనగర్ కార్పొరేషన్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్లు అబ్దుల్ ముజీబ్ అయ్యూబ్, ఎహ్తెషామ్ ఉల్ హక్, వసీం అక్టమ్ బూత్ లెవల్ ఏజెంట్స్ పాత్ర, బాధ్యతలు, ఎన్యుమరేషన్ ఫార్ములు, ఓటర్ల ధృవీకరణ, సెల్ఫ్ మ్యాపింగ్, ప్రోజెనీ మ్యాపింగ్, క్లెయిమ్స్ మరియు ఆబ్జెక్షన్స్ ప్రక్రియ వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు.SIR2026 ప్రక్రియలో బూత్ లెవల్ ఏజెంట్లుగా సేవలందించేందుకు ఆసక్తి చూపిన కార్యకర్తలు ఎన్నికల విధానాలు, సాంకేతిక అంశాలపై స్పష్టత పొందారు. పారదర్శక ఓటరు జాబితా కోసం పార్టీ కార్యకర్తలు చురుకుగా పాల్గొని ప్రజలకు సహాయం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ చైర్మన్ శ్రవణ్ నాయక్, నేహాల్ అహ్మద్, అహ్మద్ అలీ, లేయీక్ ఖాద్రీ, అబ్దుల్ రహేమాన్, ముస్తాక్ అహ్మద్, ఎండీ చాంద్, ఆమెర్, గంగుల దిలీప్, జమీల్ అహ్మద్, భాయ్ బషీర్, అబ్దుల్ బారి, ఇక్రమ్, అజీం, సలీం, ఖాజా పాషా, అహ్మద్ సర్వర్ ఖాన్, ఎండీ ఖలీంమొద్దీన్, ఫజల్ సలీంమొద్దీన్, బొబ్బిలి విక్టర్, సుంకరి గణపతి, హసీనా, శిల్ప, వసీం, రాజ్ కుమార్, ఇమ్రాన్, ఖాజా ఖాన్, కరీం, అజీమ్, ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమంలో జపాన్ ప్రతినిధుల సందడి వి.బి. ఫౌండేషన్‌లో అన్నదాన కార్యక్రమం.. వృద్ధులకు భరోసా...







**తొలి అక్షరం/కరీంనగర్ ఏప్రిల్ 19 :** కరీంనగర్ నగరంలోని వి.బి. ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమంలో ఆదివారం ప్రత్యేక సందడి నెలకొంది. స్థానిక నిర్వాహకులు, జపాన్‌కు చెందిన తమ వ్యాపార భాగస్వాములతో కలిసి ఆశ్రమ నివాసితులకు ప్రత్యేక భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జపాన్ ప్రతినిధి బృందం వృద్ధులతో ముచ్చటించి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమంలోని వృద్ధులు ఎదుర్కొంటున్న సమస్యలను, ముఖ్యంగా మౌలిక సదుపాయాల కొరతను ప్రతినిధుల బృందానికి నిర్వాహకులు వివరించారు. వృద్ధుల జీవన పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించిన ప్రతినిధులు, వారి దీనస్థితిని చూసి చలించిపోయారు. పరిమిత వనరులు ఉన్నప్పటికీ, వి.బి. ఫౌండేషన్ అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని వారు కొనియాడారు.**అండగా ఉంటాం:** భవిష్యత్తులోనూ ఫౌండేషన్ కార్యకలాపాలకు తమ వంతు సహకారం అందిస్తామని జపాన్ ప్రతినిధులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. సమాజంలో వృద్ధుల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# జూఖ ను చూస్తే కడుపు తరక్కుపోతోంది- మరో స్టార్ బ్యాటర్ అవుట్



ఈ ఐపీఎల్ లో చెన్నై సూపర్ కింగ్స్ పరిస్థితి అధ్వాన్నం. ఏదీ కలిసి రావట్లేదు. ఇప్పటికే ఆడిన ఆరు మ్యాచ్ లల్లో నాలుగింట్లో ఓడింది. నాలుగు పాయింట్లతో ఏడో స్థానంలో కొనసాగుతోంది. వరుసగా రెండు మ్యాచ్ లల్లో విజయాలు సాధించి గాడినపడిందనుకునే లోపే సన్ రైజర్స్ హైదరాబాద్ రూపంలో భారీ అడ్డంకి ఎదురొచ్చింది. దీన్ని అధిగమించలేక చతికలిపడిందా మోస్ట్ సక్సెస్ ఫుల్ టీమ్. అటు ధోనీ కూడా అందుబాటులో ఉండట్లేదు. అదిగో ఇదిగో అంటూ ప్రతి మ్యాచ్ కూ దాటవేస్తోన్నాడు.

ఈ పరిస్థితుల్లో చెన్నై సూపర్ కింగ్స్ కు మరో షాక్ తగిలింది. యంగ్ స్టార్ బ్యాటర్ ఆయుష్ మాత్రే జట్టుకు దూరం అయ్యాడు. చెన్నై జట్టులో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ ఇతనొక్కడే. హామ్‌స్ట్రింగ్ గాయంతో మూడు వారాల పాటు అందుబాటులో ఉండట్లేదు. శనివారం సన్‌రైజర్స్ హైదరాబాద్ జరిగిన మ్యాచ్ సందర్భంగా మాత్రేకు గాయం అయింది. రన్ తీస్తుండగా గాయపడ్డాడు.ఫిజియో టామీ సిమ్‌సెక్ చికిత్స తర్వాత కూడా అతను ఇబ్బంది పడ్డాడు. కనీసం సింగిల్ తీయలేకపోయాడు. తొంద రపాటు షాట్‌తో అవుట్ అయ్యాడు. తన సహచరుడు రామకృష్ణ ఘోష్, ఫిజియో సహాయంతో మైదానం వీడాడు. ఈ గాయం వల్ల మాత్రే కనీసం నాలుగు మ్యాచ్‌లకు దూరం కానున్నట్లు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ తెలిపింది. 23న ముంబై ఇండియన్స్, 26న గుజరాత్ టైటాన్స్, మే 2న ముంబై ఇండియన్స్, 5న ఢిల్లీ కేపిటల్స్ తో మ్యాచ్ లకు అతను దాదాపుగా ఆడకపోవచ్చు. రేపు ముంబైలో అతనికి స్కాన్ చేయనున్నారు. గాయం తీవ్రత ఇంకా తెలియట్లేదు. మూడు వారాలు దూరంగా ఉంటాడని అంచనా. మే 10న లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్‌కు తిరిగి వస్తాడని అనుకోవడం కూడా తొందరపాటే అవ్వొచ్చు. గాయానికి ముందే ఆయుష్ మాత్రే హామ్‌స్ట్రింగ్‌కు బ్యాండేజీ కనిపించింది. దీంతో అతను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడాడు. మాత్రే గాయంపై హస్సీ మాట్లాడాడు. హామ్‌స్ట్రింగ్ ఇంజ్యూరీగా తేల్చాడు. స్కాన్ తర్వాతే దాని తీవ్రత తెలుస్తుందని చెప్పాడు. అతని గాయం వల్ల జట్టుకు నష్టమేనని, బెంచ్‌పై ఉన్న ఇతర ఆటగాళ్లకు అవకాశం వస్తుందని పేర్కొన్నాడు.

# మమ్మల్ని ముంచింది అదే- ఢిల్లీ మ్యాచ్ ఓటమిపై తేల్చేసిన ఆర్సీబీ..



బెంగళూరు చిన్న స్వామి స్టేడియంలో నిన్న ఢిల్లీ క్యాపిటల్స్ జరిగిన ఐపీఎల్ మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆరు వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఆర్సీబీ విధించిన 176 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ క్యాపిటల్స్ చివరి ఓవర్లో మరో బంతి మిగిలి ఉండగానే ఛేదించింది. అయితే ఈ మ్యాచ్ ను చివరి ఓవర్ వరకూ తీసుకురావడంలో సఫలమైన ఆర్సీబీ.. లాస్ట్ మినిట్ లో డేవిడ్ మిల్లర్ ను నియంత్రించలేక చేతులెత్తేసింది. అయితే ఆర్సీబీ టీమ్ మేనేజ్ మెంట్ మాత్రం దీని వెనుక మరో కారణం చెబుతోంది.ఢిల్లీతో మ్యాచ్ లో ఎక్కువ భాగం ఆ జట్టును బాగానే కట్టడి చేసినప్పటికీ, డేవిడ్ మిల్లర్, ట్రిస్టన్ స్టబ్స్ ఒక బంతి మిగిలి ఉండగా ఛేజింగ్‌ను పూర్తి చేయడంతో ఆ స్కోరు చాలా తక్కువని అర్థమైంది. ఈ నేపథ్యంలో సొంత గ్రౌండ్ లో తమ మొదటి ఓటమిపై స్పందిస్తూ.. ఆర్సీబీ క్రికెట్ డైరెక్టర్ మో బోబాట్.. జట్టు ఆటను అతిగా విశ్లేషించబోదని పేర్కొన్నారు. తాము పాజిటివ్ విషయాలను, ఇంకా మెరుగు పరుచుకోవాల్సిన అంశాలను ఎప్పుడూ పరిగ ణనలోకి తీసుకుంటామన్నాడు. మొత్తంగా ఈ టోర్నీలో చాలా బాగా బ్యాటింగ్ చేస్తున్నామని, కాబట్టి ఈ మ్యాచ్ నుంచి కొన్ని పాఠాలు నేర్చుకుని, తర్వాతి మ్యాచ్‌లో తిరిగి మా సాధారణ ప్రయత్నిస్తామన్నాడు.

# జురెల్ కళ్లుచెదిరే స్టంపింగ్.. మరో ఓటమి దిశగా కోల్‌కతా



పంతొమ్మిదో సీజన్‌లో తొలి విజయం కోసం నిరీక్షిస్తున్న కోల్‌కతాను టాపార్డర్ బ్యాటర్లు మళ్లీ ముంచేశారు. ఇన్నింగ్స్ తొలి బంతికే ఓపెనర్ టిమ్ సీఫర్ట్(0)ను ఆర్చర్ బౌల్డ్ చేయగా.. బర్గర్ ఓవర్లో ఫామ్‌లో లేని అజింక్యా రహానే(0) ఔటయ్యాడు. క్రీజులో కుదురుకున్నట్టే అనిపించిన కామెరూన్ గ్రీన్(27)ను ధ్రువ్ జురెల్ అద్భుతంగా స్టంపౌట్ చేయడంతో కోల్‌కతా మూడో వికెట్ కోల్పోయింది.సొంత గడ్డపై ఏ జట్టైనా చెలరేగిపోతుంది. కానీ, కోల్‌కతా నైట్ రైడర్స్ మాత్రం చతికిలపడుతోంది. వరుణ్ చక్ర వర్తి(3-14), కార్తిక్ త్యాగీ(3-22)ల ప్రదర్శ నతో రాజస్థాన్ రాయల్స్‌ను 155కే కట్టడి చేసిన కోల్‌కతా బ్యాటింగ్‌లో తడబాటును కొనసాగించింది. ఆర్చర్ సంధించిన మొదటి బంతికే సీఫర్ట్(0) బౌల్డయ్యాడు. ఆ తర్వాతి ఓవర్లో అజింక్యా రహానే(0)ను బర్గర్ వెనక్కి పంపాడు. ఓపెనర్లు డకౌటైన వేళ ఇంప్యాక్ట్ సబ్ రఘువంశీ(10 నాటౌట్) జతగా కామెరూన్ గ్రీన్(27) ధనాధన్ ఆడాడు.బౌండరీలతో స్కోర్ బోర్డును ఉరికిస్తున్న గ్రీన్‌ను బిష్ణోయ్ బోల్తా కొట్టించాడు. వైడ్ బాల్ ఆడబోయిన గ్రీన్‌ను.. జురెల్ రెప్పపాటులో స్టంపింగ్ చేశాడు.

# 'చేతబడిపై చర్యలు తీసుకోండి': బీసీసీఐకి సీఎస్కే ఫిర్యాదు




ఐపీఎల్ 2026లో భాగంగా శనివారం సీఎస్కే, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ అనంతరం సోషల్ మీడియాలో ఓ వింత చర్చ మొదలైంది. ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ విజయం సాధించిన తర్వాత సీఎస్కే ఓటమికి "చేతబడి" కారణమంటూ కొందరు సృష్టించిన ఫేక్ లెటర్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది.నిమ్మకాయల మాయా జా లం.. మీమ్స్ వెల్లువహైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో ఓ వింత దృశ్యం కెమెరా కం టికి చిక్కింది. సీఎస్కే బ్యాటర్ శివమ్ దూబే క్రీజులో ఉన్న సమయంలో గ్యాలరీలోని ఓ సన్‌రైజర్స్ అభిమాని నిమ్మకాయను చేతిలో పట్టుకుని తిప్పుతూ ఏదో మంత్రాలు చదు వుతున్నట్లు కనిపించాడు. సరిగ్గా అదే సమ యంలో శివమ్ దూబే ఔటవ్వడం యాద చ్ఛికంగా జరిగినా.. నెటిజన్లు మాత్రం దీనిని "చేతబడి" అంటూ మీమ్స్‌తో హోరెత్తించారు.

ఈ మీమ్స్ రచ్చ అలా కొనసాగుతుండగానే.. కొందరు ఆకతాయిలు ఒక అడుగు ముందుకు వేసి ఏకంగా ఒక ఫేక్ లెటర్ సృష్టించారు. చెన్నై సూపర్ కింగ్స్ సీఈఓ కాశీ విశ్వనాథన్ సంతకంతో ఉన్నట్లుగా భ్రమ కలిగించేలా ఆ లెటర్ ఉంది. "సన్‌రైజర్స్ అభిమానులు చేసిన చేతబడి, క్షుద్ర పూజల వల్లే మా ప్లేయర్లు ఫామ్ కోల్పోయి వింతగా ఔట్ అయ్యారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోండి" అని అందులో రాసి ఉంది. అయితే ఈ లెటర్ పూర్తిగా నకిలీదని, ఫోటోషాప్ సాయంతో సృష్టిం చబడిందని ఫ్యాక్ట్ చెక్ సంస్థలు తేల్చాయి. బీసీసీఐకి కానీ, సీఎస్కే యాజమాన్యం కానీ ఇలాంటి వింత ఫిర్యాదు ఏదీ చేయలేదని స్పష్టమైంది.

ఈ ఫేక్ లెటర్ ఇంతలా వైరల్ కావడానికి మరో కారణం ఉంది. ఇటీవల బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో స్థానిక డీజే సీఎస్కే ఆటగాళ్లను కించపరిచేలా వ్యవహరించాలని సీఎస్కే అధికారికంగా బీసీసీఐకి ఫిర్యాదు చేసింది. ఈ సంఘటన నిజం కావడంతో ఈ చేతబడి ఫిర్యాదు కూడా నిజమేనని చాలా మంది భ్రమపడ్డారు.ఐపీఎల్ అంటేనే జోష్.. అందులోనూ హైదరాబాద్-చెన్నై జట్ల మధ్య పోరు అంటే ఆ మజానే వేరు. ఈ క్రమంలో వచ్చే మీమ్స్ సరదాగా ఉన్నంత వరకు పర్వాలేదు కానీ, ఇలా అధికారిక లెట ర్లను సృష్టించి భిప్రాయపడుతున్నారు.

# సన్‌రైజర్స్ లో ధురంధర్- ఒకే టికెట్ పై రెండు సినిమాలు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19 ఎడిషన్ లో సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయాల పరంపర కొనసాగుతోంది. శనివారం రాత్రి ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో చెన్నై సూపర్ కింగ్స్‌పై 10 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో పాయింట్ల పట్టికలో దూసుకెళ్లింది. నాలుగో స్థానంలో నిలిచింది. ఇప్పటివరకు ఆరు మ్యాచ్ లను ఆడిన సన్ రైజర్స్ మూడింట్లో నెగ్గింది. మొత్తం ఆరు పాయింట్లు ఉన్నాయి ఈ జట్టు ఖాతాలో. తొలుత బ్యాటింగ్ కు దిగిన సన్ రైజర్స్ తొమ్మిది వికెట్ల నష్టానికి 194 పరుగులు చేసింది. ఈ లక్ష్యాన్ని ఛేదించడంలో చెన్నై తడబడింది. నిర్ణీత ఓవర్లలో 184 పరుగులు మాత్రమే చేయగలిగింది. చెన్నై ఇన్నింగ్ లో మాథ్యూ షార్ట్ ఒక్కడే టాప్ స్కోరర్. 34 పరుగులు చేశాడు. టాప్ ఆర్డర్ లో ఆయుష్ మాత్రే మినహా ఏ ఒక్కరు కూడా వేగంగా పరుగులు చేయలేకపోయారు. మాత్రే మాత్రమే 13 బంతుల్లో 30 పరుగులు బాదాడు. సంజు శాంసన్, రుతురాజ్ గైక్వాడ్, శివం దుబే వంటి బ్యాటర్లందరూ విఫలం అయ్యారు.

సన్‌రైజర్స్ హైదరాబాద్ లో ఓపెనర్ అభిషేక్ శర్మ మెరుపులు మెరిపించాడు. 15 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతని ఇన్నింగ్ లో ఆరు ఫోర్లు, నాలుగు సిక్సర్లు ఉన్నాయి. 268. 18 స్ట్రైక్ రేట్ ను నమోదు చేశాడు. మరోవంక హెన్రిక్ క్లాసెన్ అర్ధ సెంచరీతో సత్తా చాటాడు. 39 బంతుల్లో 59 పరుగులు చేశాడు. మినిమం గ్యారంటీతో పరుగులు రాబట్టుకుంటోన్నాడు క్లాసెన్. ఇప్పటికే తన ఖాతాలో ఉన్న ఆరెంజ్ క్యాప్ ను వదులుకోవట్లేదు. ఇద్దరు మినహా మరెవెరూ భారీగా పరుగులు చేయలేకపోయారు.

ట్రావిస్ హెడ్ ఈ మ్యాచ్ లో కూడా విఫలం అయ్యాడు. 23 పరుగులు మాత్రమే చేశాడు. కేప్టెన్ ఇషాన్ కిషన్ గోల్డెన్ డకౌట్ అయ్యాడు. అనికేత్ వర్మ- 2, నితీష్ కుమార్ రెడ్డి- 12, సలీల్ అరోరా- 13, లియామ్ లివింగ్ స్టన్- 1, శివాంగ్ కుమార్- 12 పరుగులు చేశారు. 195 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో చెన్నై ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. వరుసగా వికెట్లు పడ్డాయి. పవర్‌ప్లే ముగిసే సమయానికి మూడు వికెట్లను కోల్పోయింది.

నితీష్ రెడ్డి బౌలింగ్‌లో సంజూ శాంసన్ (7 పరుగులు) తొలి వికెట్‌గా వెనుతిరగగా, ఆ తర్వాత రుతురాజ్ గైక్వాడ్, ఆయుష్ కూడా పెవిలియన్ చేరారు. పవర్‌ప్లే ఆరు ఓవర్లలో చెన్నై మూడు వికెట్ల నష్టానికి 76 పరుగులు చేసింది. ఆ తర్వాత మాథ్యూ షార్ట్, సర్ఫరాజ్ ఖాన్ క్రీజులో నిలదొక్కుకున్నారు గానీ భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పలేకపోయారు. మలి ంగ బౌలింగ్‌లో నితీష్ రెడ్డికి క్యాచ్ ఇచ్చి సర్ఫ రాజ్ ఖాన్ ఔటయ్యాడు. ఆ వెంటనే బ్రెవిస్ కూడా శివాంగ్ కుమార్ చేతికి చిక్కాడు. దీంతో 11 ఓవర్లలో 112/5 పరుగులు చేసింది.

ఈ దశలో చెన్నైకి మాథ్యూ షార్ట్, శివమ్ దూబే కాస్త ఆశలు రేకెత్తించినా, కీలక సమయంలో మాథ్యూ షార్ట్ వెనుతిరిగాడు. చివరి ఓవర్లలో శివం దూబే వేగంగా పరుగులు చేయాలని ప్రయత్నించాడు గానీ సాధ్యపడలేదు.

# మలుపు తిప్పిన మలింగా.. గెలిపించిన ప్రఫుల్ హింగే




ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసింది. శనివారం ఉప్పల్ స్టేడియం వేదికగా ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 12 పరుగుల తేడాతో చెన్నై సూపర్ కింగ్స్ పై గెలుపొందింది. ఇషాన్ మలింగా తీన్మార్ బౌలింగ్‌తో మ్యాచ్‌ను మలుపు తిప్పితే.. ప్రఫుల్ హింగే ఆఖరి ఓవర్‌ను కట్టడిగా వేసి విజ యంలో కీలక పాత్ర పోషించాడు. 195 పరుగుల లక్ష్యఛేదనలో చెన్నై సూపర్ కింగ్స్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 184 పరుగులకే పరిమి తమై ఓటమిపాలైంది. ఆయుష్ మాత్రే(13 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 30), మాథ్యూ షార్ట్(30 బంతుల్లో 3 ఫోర్లతో 34), శివమ్ దూబే(16 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 21) పోరాడినా ఫలితం లేకపోయింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో ఇషాన్ మలింగా(3/29) మూడు వికెట్లు తీయగా.. నితీష్ కుమార్ రెడ్డి(2/19) రెండు వికెట్లు పడగొట్టాడు. శివాంగ్ కుమార్(1/18), సాకిబ్ హుస్సేన్( 1/32), ప్రఫుల్ హింగే(1/60) చెరో వికెట్ తీసారు .అంతకుముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ 20 ఓవర్లలో 9 వికెట్లకు 194 పరుగులు చేసింది. అభిషేక్ శర్మ(22 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 59), హెన్రీచ్ క్లాసెన్(39 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 59) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. సీఎస్‌కే బౌలర్లలో అన్షుల్ కంబోజ్(3/22), జెమీ ఓవర్టన్(3/37) మూడేసి వికెట్లు తీయగా..ముఖేష్ చౌదరి(2/21) రెండు వికెట్లు పడగొట్టాడు. గుర్జప్నీత్ సింగ్(1/34)కు ఒక వికెట్ దక్కింది.

మలుపు తిప్పిన మలింగా..195 పరుగుల లక్ష్య ఛేదనలో చెన్నై సూపర్ కింగ్స్ వరుసగా వికెట్లు కోల్పోయింది. పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయినా.. ఆయుష్ మాత్రే దూకుడైన బ్యాటింగ్‌తో ఆ జట్టు 76 పరుగులు చేసింది. ఆ తర్వాత సర్ఫరాజ్ ఖాన్ మాథ్యూ షార్ట్ ఇన్నింగ్స్ నిలబెట్టే ప్రయత్నం చేయగా.. మలింగా దెబ్బతీసాడు.

సర్ఫరాజ్ ఖాన్‌ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆ వెంటనే డేంజరస్ డెవాల్డ్ బ్రేవిస్(0)ను శివాంగ్ కుమార్ క్యాచ్ ఔట్ చేయడంతో మ్యాచ్ సన్‌రైజర్స్ వైపు మళ్లింది. మాథ్యూ షార్ట్(34)ను మలింగా పెవిలియన్ చేర్చి మ్యాచ్‌ను ఉత్కంఠగా మార్చాడు. శివమ్ దూబే(21)ను హుస్సేన్ క్లీన్ బౌల్డ్ చేయగా.. అన్షుల్ కంబోజ్ భారీ సిక్సర్‌తో మ్యాచ్‌ను ఉత్కంఠగా మార్చాడు.గెలిపించిన ప్రఫుల్ హింగే..ఆఖరి ఓవర్‌లో సీఎస్‌కే విజయానికి 18 పరుగులు అవసరం కాగా.. ఇషాన్ కిషన్ ప్రఫుల్ హింగేకు బంతినిచ్చాడు. అప్పటికే అతను 3 ఓవర్లలో 53 పరుగులిచ్చుకోవడంతో అందరూ భయపడ్డారు. అందుకు తగ్గట్లే ప్రఫుల్ హింగే నోబాల్ వేసి టెన్షన్ పెట్టాడు. కానీ కట్టుదిట్టమైన బౌలింగ్‌తో 7 పరగులే ఇచ్చి జెమీ ఓవర్టన్‌ను ఔట్ చేశాడు. దాంతో సన్‌రైజర్స్ విజయం లాంఛనమైంది.రాజస్థాన్ రాయల్స్‌తో గత మ్యాచ్‌లోనూ ప్రఫుల్ హింగే మ్యాచ్ విన్నింగ్ ప్రదర్శన సంగతి తెలిసిందే. తన అరంగేట్ర మ్యాచ్ ఫస్ట్ ఓవర్‌లోనే మూడు వికెట్లు తీసి రాజస్థాన్ పతనాన్ని శాసించాడు. తాజా మ్యాచ్‌లో తొలి 3 ఓవర్లలో విఫలమైనా.. ఆఖరి ఓవర్‌ను కట్టుదిట్టంగా వేసి మరోసారి హీరో అయ్యాడు.

# టీ20ల్లో సంచలనం.. వైభవ్ వికెట్‌తో చరిత్ర సృష్టించిన మిస్టరీ స్పిన్నర్..




పొట్టి క్రికెట్‌లో భారత ఆటగాడు వరుణ్ చక్రవర్తి సంచలనం సృష్టించాడు. మిస్టరీ స్పిన్నర్‌గా పేరొందిన వరుణ్ రెండొందల వికెట్ల క్లబ్‌లో చేరాడు. రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఔట్ చేయడం ద్వారా వరుణ్ ఈ ఫీట్ సాధించాడు. పొట్టి ఫార్మాట్‌లో అత్య ంత వేగంగా 200ల వికెట్లు తీసిన భారత స్పిన్నర్‌గా అవతరించాడు. మొత్తంగా.. ఐదో బౌలర్‌గా ఘనత సొంతం చేసుకున్నాడీ లెగ్ స్పిన్నర్.ఐపీఎల్ సంచలనంగా భారత జట్టులోకి వచ్చిన వరుణ్ చక్రవర్తి టీ20ల్లో రెండొందల వికెట్లు తీశాడు. పంతొమ్మిదో సీజన్ ఐపీఎల్‌తో మళ్లీ ఫామ్ అందుకున్న ఈ లెగ్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ రికార్డును బ్రేక్ చేశాడు. చైనామన్ బౌలర్ కుల్దీప్ 160 ఇన్నింగ్స్‌ల్లో 200 వికెట్లు తీయగా వరుణ్ కేవలం 155 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ క్లబ్‌లో చేరాడు.అగ్రస్థానంలో అర్ష్‌దీప్ భారత బౌలర్లలో అందరికంటే తక్కువగా151 ఇనిన్గ్స్‌ల్లో రెండొందల వికెట్లతో అర్ష్‌దీప్ సింగ్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. జయదేవ్ ఉనాద్కాట్(162 ఇన్నింగ్స్‌లు), షమీ(165 ఇన్నింగ్స్‌లు)లు దక్కించుకున్నారు.

# చరిత్ర సృష్టించిన బంగారం: దశాబ్ద కాలంగా పసిడి 'విశ్వరూపం'..


భారతీయుల పాలిట 'బంగారం' కేవలం ఒక లోహం మాత్రమే కాదు.. అది తరతరాల నమ్మకం, శాశ్వత సంపదకు నిదర్శనం. నేడు ఏప్రిల్ 19, 2026న దేశవ్యాప్తంగా అక్షయ తృతీయ జరుపుకుంటున్న వేళ, రిటైల్ పెట్టుబడిదారులు మరోసారి బులియన్ మార్కెట్ వైపు పరుగులు తీస్తున్నారు. అయితే, ఈ ఏడాది అక్షయ తృతీయ మునుపటి కంటే చాలా ప్రత్యేకం. ఎందుకంటే, గత ఏడాది కాలంలో పసిడి ఇచ్చిన రాబడులు చూస్తుంటే సామాన్యులకే కాదు, ఆర్థిక నిపుణులకు కూడా మైండ్ బ్లాంక్ అవుతోంది.గత అక్షయ తృతీయ (2025) నుండి నేటి వరకు బంగారం ధరలు ఏకంగా 63.4% రాబడులను అందించాయి. ఇది ఇటీవలి కాలంలో అత్యంత బలమైన ర్యాలీలలో ఒకటిగా నిలిచింది. ఎంసీఎక్స్ గణాంకాల ప్రకారం.. 2025 ఏప్రిల్ 30న 10 గ్రాముల బంగారం ధర సుమారురూ.94,611 ఉండగా, నేడు ఏప్రిల్ 18 నాటికి అది ఏకంగారూ.1,54,609కి చేరుకుంది. అంటే కేవలం ఒకే ఏడాదిలో తులం బంగారంపై ఏకంగారూ.59,998 పెరిగింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు,



వివిధ దేశాల సెంట్రల్ బ్యాంకులు పెద్ద ఎత్తున బంగారాన్ని కొనుగోలు చేయడం ఈ పెరుగుదలకు ప్రధాన కారణాలుగా నిలిచాయి.ఈ గణాంకాలను చూస్తుంటే, అస్థిరమైన స్టాక్ మార్కెట్ కంటే బంగారం నమ్మదగిన దీర్ఘకాలిక ఆస్తిగా తన కీర్తిని మరింత బలపర్చుకుంది.రూ. 2 లక్షల మైలురాయిని చేరుకుంటుందా ఇప్పుడు ఇన్వెస్టర్ల మెదడులో మెదులుతున్న ఏకైక ప్రశ్న.. వచ్చే అక్షయ తృతీయ నాటికి తులం బంగారంరూ.2,00,000 మార్కును తాకుతుందా? అని. దీనిపై వెంతురా సెక్యూరిటీస్ కమోడిటీస్ హెడ్ ఎన్ఎస్ రామస్వామి సానుకూలంగా స్పందించారు. 2026 డిసెంబర్ నాటికి బంగారంరూ.1.75 లక్షలకు చేరి, వచ్చే అక్షయ తృతీయ నాటికిరూ.2 లక్షల మైలురాయిని తాకే బలమైన అవకాశాలు ఉన్నాయని ఆయన అంచనా వేశారు. 2026 ప్రారంభ ంలో నేరూ.1.5 లక్షల కీలక స్థాయిని దాటడం అనేది మార్కెట్ నిర్మా ణంలో వచ్చిన ప్రాథమిక మార్పుగా ఆయన అభివర్ణి ంచారు. బంగారం ధరలు రికార్డు స్థాయిలో పెరుగుతుండటంతో వినియోగదారుల కొనుగోలు తీరులో మార్పు వచ్చింది. గత పండుగ సీజన్‌తో పోలిస్తే దేశీయ టికెట్ సైజు (కొనుగోలు సామ ర్థ్యం) 69% పెరిగినప్పటికీ, ఫిజికల్ డిమాండ్ (టన్నేజీ) 31% పడిపోయింది. అంటే జనాలు భారీ ఆభరణాలకు బదులుగా.. శుభకరం కోసం బంగారం నాణేలు, మొగ్గు చూపుతున్నారు.

# రూపాయికి బంగారం: డిజిటల్ గోల్డ్ వెనుకున్న అసలు రిస్క్

భారతీయులకు బంగారం అంటే కేవలం లోహం కాదు, అదొక సెంటిమెంట్. పండుగలు, వివాహాల సమయంలో బంగారం కొనడం మనకు ఆచారంగా వస్తోంది. అయితే, మీరు కేవలం 'పెట్టుబడి' కోసమే బంగారం కొనాలనుకుంటే మాత్రం కొన్ని విషయాలు తప్పనిసరిగా తెలుసుకోవాలి. నిపుణుల అభిప్రాయం ప్రకారం, బంగారం కొనే పద్ధతిని బట్టే మీ లాభాలు ఆధారపడి ఉంటాయి.సాంప్రదాయకంగా మనం కొనే బంగారు నగలు పెట్టుబడిగా చూస్తే అంత సమర్థవంతమైనవి కావు. దీనికి ప్రధాన కారణం 'తయారీ ఛార్జీలు' మిరా మనీ అనలిస్ట్ రోహన్ గోయల్ ప్రకారం, డిజైన్‌ను బట్టి 8% నుండి 25% వరకు మేకింగ్ ఛార్జీలు ఉంటాయి. దీనికి తోడు 3% జీఎస్టీ అదనం. అంటే, మీరు బంగారం కొన్నప్పుడే అసలు ధర కంటే 10-25% ఎక్కువ చెల్లిస్తున్నారు. మీరు తిరిగి అమ్మేటప్పుడు ఈ మేకింగ్ ఛార్జీలు, పన్నులు తిరిగి రావు. అందుకే నగలను 'వినియోగ వస్తువు'గా చూడాలి తప్ప, స్వచ్ఛమైన ఇన్వెస్ట్‌మెంట్‌గా కాదు.ఇటీవల పేటీఎం అమెజాన్ వంటి యాప్‌ల ద్వారా కేవలం ఒక్క రూపాయికే బంగారం కొనే 'డిజిటల్ గోల్డ్' ట్రెండ్ నడుస్తోంది. దీనివల్ల



నిల్వ చేసే సమస్య ఉండదు, సురక్షితమైన వాల్ట్‌లలో మీ బంగారం భద్రంగా ఉంటుంది. అయితే, ఇందులో ఒక పెద్ద మైనస్ ఉంది. డిజిటల్ బంగారం అనేది ప్రస్తుతం భారతదేశంలో ఏ నియంత్రణ వ్యవస్థ పరిధిలో లేదు. ఇది భద్రత మరియు పారదర్శకతపై ఆందోళనలను పెంచుతుంది. చిన్న మొత్తంలో పొదుపు చేయడానికి ఇది బాగున్నా, భారీ పెట్టుబడులకు ఇది కొంత రిస్క్‌తో కూడుకున్నది.మీరు స్టాక్ మార్కెట్ ద్వారా బంగారం ధరను ట్రాక్ చేయాలనుకుంటే 'గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్లు' ఉత్తమ ఎంపిక. ఇవి సెబీ పర్యవేక్షణలో ఉండటం వల్ల అత్యంత పారదర్శకంగా ఉంటాయి. నిల్వ సమస్య లేదు, స్వచ్ఛత గురించి ఆందోళన అవసరం లేదు.2024 బడ్జెట్ ప్రకారం, భౌతిక లేదా డిజిటల్ బంగారాన్ని 24 నెలలు హోల్డ్ చేస్తే 12.5% పన్ను పడుతుంది.

## ధర్మ రక్షణ కోసం పరశురాముడి ఆగమనం.. 'మహావతార్ పరశురామ్' మోషన్ పోస్టర్ రిలీజ్

భారతీయ చలనచిత్ర రంగంలో యానిమేటెడ్ చిత్రాల సత్తాను చాటిన 'మహావతార్ నరసింహ' అఖండ విజయం తర్వాత, 'మహావతార్ సినిమాటిక్ యూనివర్స్' నుంచి రెండో అడుగు పడింది. హోంబలే ఫిల్మ్స్ మరియు క్లీమ్ ప్రొడక్షన్ సంయుక్తంగా నిర్మిస్తున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం "మహావతార్ పరశురామ్" మోషన్ పోస్టర్‌ను నేడు పరశురామ జయంతి సందర్భంగా చిత్ర బృందం విడుదల చేసింది.కేవలం 40 కోట్ల బడ్జెట్‌తో రూపొంది, బాక్సాఫీస్ వద్ద 300 కోట్లకు పైగా వసూళ్లతో రికార్డు సృష్టించిన 'మహావతార్ నరసింహ' చిత్రానికి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. దర్శకుడు అశ్విన్ కుమార్ విష్ణుమూర్తి దశావతారాల ఆధారంగా మొత్తం ఏడు చిత్రాలను ఈ యూనివర్స్‌లో భాగంగా రూపొందిస్తుండగా, రెండో చిత్రంగా




పరశురాముడి కథను ఎంచుకున్నారు. తాజాగా విడుదలైన పోస్టర్‌లో యుద్ధ భూమిలో రక్తసిక్తమైన గొడ్డలిని ధరించి, రౌద్ర రూపంలో ఉన్న పరశురాముడిని చూపిస్తూ "ధర్మం పతనమైనప్పుడు పరశురాముడు ఉద్భవిస్తాడు.. ఆయన పాలకుడు కాదు, అధర్మాన్ని అంతమొందించే శక్తి" అని పేర్కొనడం విశేషం. సామ్ సి.ఎస్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రం అత్యాధునిక 3ఈ యానిమేషన్ సాంకేతికతతో సిద్ధమవుతోంది. విజయ్ కిరగందూర్ నిర్మాణంలో రూపుదిద్దుకుంటున్న ఈ భారీ చిత్రం తెలుగు, కన్నడ, హిందీ, తమిళం కానుంది.

## వాలీబాల్ నేపథ్యంలో టాలీవుడ్ తొలి స్పోర్ట్స్ డ్రామా.. 'వాలీ' మోషన్ పోస్టర్‌ను ఆవిష్కరించిన క్రిష్

ప్రముఖ దర్శకుడు క్రిష్ జగర్లమూడి చేతుల మీదుగా విడుదలైన 'వాలీ' చిత్ర మోషన్ పోస్టర్ ప్రస్తుతం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారి ంది. టాలీవుడ్ తెరపై వాలీబాల్ క్రీడ నేపథ్య ంలో వస్తున్న మొట్టమొదటి స్పోర్ట్స్ డ్రా మాగా గుర్తింపు పొందిన ఈ చిత్రం, టైటిల్ అనౌన్స్ మెంట్‌తోనే అందరి దృష్టిని ఆకరి ్షంచింది. ఫైర్‌వాటర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యాన ర్‌పై జి. రోహన్ రెడ్డి నిర్మాణంలో, దిలీప్ కె. మనుకొండ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా మోషన్ పోస్టర్‌ను క్రిష్ తన అధికారిక ఎక్స్ ఖాతా ద్వారా లాంచ్ చేసి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మోషన్ పోస్టర్ చూస్తుంటే, ఒక గ్రామీణ నేపథ్య ంలో సాగే క్రీడా పోరాటాన్ని కళ్ళకు కట్టినట్లు చూపిం చబోతున్నారని స్పష్టమవుతోంది.

ఈ చిత్రం ప్రధానంగా తీరప్రాంత గ్రామీణ వాతావరణంలో సాగుతుంది. ఇద్దరు అన్నద




మ్ముల మధ్య ఉండే అనుబంధం, వారి జీవితాల్లో వాలీబాల్ క్రీడ పోషించే కీలక పాత్ర, మైదానంలో వారు ఎదుర్కొనే సవాళ్లు మరియు వ్యక్తిగత భావోద్వేగాల చుట్టూ కథాంశాన్ని అత్యంత ఆసక్తికరంగా మలిచారు. ఈ సినిమాతో రోనిత్ జీఆర్‌జీ కథానాయకుడిగా వెండితెరకు పరిచయం అవుతుండగా, నిపుణ్ సత్య మరో ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. వీరిద్దరి నటన ఈ చిత్రానికి ప్రధాన బలంగా నిలవనుందని చిత్ర బృందం ధీమా వ్యక్తం చేస్తోంది. ఇక అభిగ్న్య వుత్తలూరు కథానా యికగా అలరించనుండగా, రవి వర్మ, కల్పలత, వడ్లమాని శ్రీనివాస్ వంటి అనుభవం ఉన్న నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

సాంకేతికంగా కూడా ఈ చిత్రం ఉన్నత ప్రమాణాలతో రూపొందుతోంది. అరుణ్ విజేకే సినిమాటోగ్రఫీ, ఔరానోవా స్టూడియోస్ అంది ంచిన నేపథ్య సంగీతం మోషన్ పోస్టర్‌కు ప్రత్యే క ఆకర్షణను తీసుకొచ్చాయి. పవన్ కె. విప్పర్తి మరియు దిలీప్ కె. మనుకొండ సంయు క్తంగా అందించిన కథ, స్క్రీన్‌ప్లే ప్రేక్ష కులను ఉత్కం ఠకు గురిచేసేలా ఉంటాయని సమా చారం. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లోని ఉప్పాడ వంటి అందమైన తీరప్రాంతాల్లో షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ప్రస్తుతం శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపు ్కుంటోంది. జి విక్రమ్ రెడ్డి సమర్పణలో వస్తు న్న ఈ ప్రాజెక్టుకు శ్రీనివాస్ వ్యవహరిస్తున్నారు.

## అర్జున్ అంబటి యాక్షన్ థ్రిల్లర్... శ్రీవిష్ణు చేతుల మీదుగా 'పరమపద సోపానం' ట్రైలర్ లాంచ్

అర్జున్ అంబటి హీరోగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ 'పరమపద సోపానం' ట్రైలర్‌ను హీరో శ్రీవిష్ణు విడుదల చేశారు. పూరీ జగన్నాథ్ శిష్యుడు నాగ శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఆద్యంతం ఉత్కంఠ రేకెత్తించే అంశాలతో రూపొందింది. ట్రైలర్ లోని యాక్షన్ సన్నివేశాలు, రొమాంటిక్ ట్రాక్ సినిమాపై అంచనాలను పెంచేశాయి. దేవ్ జాండ్ సంగీతం అందించిన ఈ చిత్రాన్ని స్వయంభూ క్రియేషన్స్ నిర్మించింది. అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా సిద్ధమైన ఈ సినిమా ఏప్రిల్ 24న థియేటర్లలో సందడి చేయనుంది.టాలీవుడ్ యువ నటుడు అర్జున్ అంబటి కథానాయకుడిగా నటిస్తున్న



సరికొత్త యాక్షన్ థ్రిల్లర్ 'పరమపద సోపానం'. వైవిధ్యమైన కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమాపై టాలీవుడ్‌లో మంచి అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్‌ను యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో, 'కింగ్ ఆఫ్ కంటెంట్' శ్రీవిష్ణు విడుదల చేసి చిత్ర బృందానికి తన మద్దతును ప్రకటించారు.స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ వద్ద శిష్యరికం చేసిన నాగ శివ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ట్రైలర్ చూస్తుంటే పూరీ స్టైల్‌లోని మాస్ అండ్ క్లాస్ అంశాలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా హీరో అర్జున్ అంబటిని ప్రెజెంట్ చేసిన తీరు, యాక్షన్ సన్నివేశాలు మరియు రొమాంటిక్ ట్రాక్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి. జెన్నిఫర్ ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా నటించిన ఈ చిత్రంలో ఒక బలమైన సామాజిక అంశాన్ని కూడా చర్చించబోతున్నట్లు స్పష్టమవుతోంది.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న తమన్నా.. సంప్రదాయ దుస్తుల్లో మిల్కీ బ్యూటీ

ప్రముఖ సినీ నటి తమన్నా భాటియా ఆదివారం ఉదయం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుంది. సంప్రదాయ దుస్తుల్లో ఆలయానికి చేరుకున్న ఆమె, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా తన తిరుమల పర్యటనకు సంబంధించిన ఫోటోలను ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఇక సినిమాల విషయానికొస్తే, తమన్నా తదుపరి చిత్రం 'వ్వాన్' నటించబోతున్నారు. ఏక్తా కపూర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రలో కనిపిస్తుండగా, దీపక్ మిశ్రా మరియు అరుణాభ్ కుమార్ ఈ



చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రం రక్షా బంధన్ కానుకగా ఈ ఏడాది ఆగస్టు 28న థియేటర్లలో విడుదల కానుంది.


## తెలుగులో ప్యూర్ ఛిల్లింగ్ హార్రర్ ఫిల్మ్: మైత్రీ- ప్రశాంత్ నీల్ బిగ్ ప్లాన్

టాలీవుడ్ లో భారీ కమర్షియల్ చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ అయిన పేరుపొందిన ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ రూట్ మార్చింది. ఓ ప్రయోగానికి తెర తీసింది. ఇప్పుడు హారర్ జానర్‌లోకి ప్రవేశిస్తోంది. కేజీఎఫ్ ఫేమ్ ప్రశాంత్ నీల్ తో కలిసి ఓ ఛిల్లింగ్ హార్రర్ మూవీని నిర్మిస్తోంది. ఈ సినిమా టైటిల్ ను కూడా ఆవిష్కరించిందీ ప్రొడక్షన్ హౌస్. దీనికి సంబంధించిన ఓ పోస్టర్ రిలీజ్ అయింది. ఫస్ట్ లుక్ లోనే ఏదో ఉందనిపించేలా చేసింది.ఈ మూవీ టైటిల్.. 418. ప్రశాంత్ నీల్ సమర్పణలో ఈ సినిమా తెరకెక్కుతోంది. యువ దర్శకుడు కీర్తన్ నాడగౌడ రూపొందిస్తోన్నారు. సూర్య రాజ్, చరణ్ లక్కరాజు, ప్రీతి పగడాల ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. హార్రర్ జానర్ లో మైత్రీ మూవీ మేకర్స్ అడుగు పెట్టడం, దీనికోసం ప్రశాంత్ నీల్ తో కొలాబరేట్ కావడం టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అయింది.టైటిల్ రిలీజ్ పోస్టర్ లో 418 అనే నంబర్ ప్రధానంగా కనిపిస్తోంది. రక్తపు మరకలతో లాక్ చేసి ఉన్న తలుపుపై ఆ అక్షరాలు ఉం డటం.. సినిమా డెప్త్ ను సూచిస్తోంది. మూసివున్న తలుపుల వెనుక ఉన్న మర్మం, 418 అనే అంకెల అంతరార్థం హాట్ టాపిక్ అయింది. డార్క్ సీక్రెట్స్, లోన్లీ నెస్.. ఇలా అన్నీ ఈ పోస్టర్ లో కలబోశాయి. ఎటువంటి కామెడీ లేకుండా ప్యూర్ హార్రర్ జానర్ లో తెరకెక్కుతోందనడానికి ఇవే ఉదాహరణలు."హారర్ సినిమాల్లో నవ్వడం ఇక చాలు.. ఇప్పుడు భయపడాల్సిన సమయం వచ్చింది.." అనే ట్యాగ్‌లైన్ కూడా పెట్టాడంటే దర్శకుడు కీర్తన్




నాడగౌడ గట్స్ హ్యాట్సాఫ్ చెప్పాల్సిందే. పకడ్బందీ స్క్రీన్ ప్లేతో బౌండ్ స్క్రిప్ట్ రెడీ చేశాడాయన. ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న హారర్-కామెడీ జానర్ కు ఓ సవాల్. ఈ సినిమాకు వెంకీ జీజీ సంగీతం అందించగా, దినేష్ దివాకర్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చూసుకున్నారు. '418'లోని మిగిలిన నటీనటులు, సాంకేతిక ప్రకటించనున్నారు.

## ఆధ్యాత్మిక కలయిక.. 'వాల్మీకి రామాయణం' కోసం జతకట్టిన ఇళయరాజా




భారతీయ సంగీత శిఖరం, మాస్ట్రో ఇళయరాజా మరో అద్భుతమైన ఆధ్యాత్మిక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. బాలీవుడ్ నుంచి ప్రతిష్టాత్మక 'వాల్మీకి రామాయణం' రాబోతుండగా ఈ చిత్రానికి ఆయన సంగీతం అందించ బోతున్నాడు. ఈ విషయాన్ని తెలియజేస్తూ, ఇదొక ఆధ్యాత్మిక కలయిక.. సంగీతం ఇప్పుడు ఒక నైవేద్యం అంటూ చిత్ర బృందం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.భావనా తల్వార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం, వాల్మీకి మహర్షి రచించిన అసలు సిసలు రామా యణ ఇతిహాసాన్ని వెండితెరపై ఆవిష్క రించ నుంది. ఇప్పటికే భారీ అంచనాలు ఉన్న ఈ చిత్రానికి ఇళయరాజా తన సంగీతంతో ప్రాణం పోయనున్నారు. విజువల్స్ మరియు సంగీతం పరంగా అత్యున్నత ప్రమాణాలతో రూపు దిద్దుకుంటున్న ఈ చిత్రం 2026 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా విడుదల కానుంది.

## పవన్ కళ్యాణ్ హెల్త్ అప్‌డేట్ ఇచ్చిన చిరంజీవి.. స్పందించిన అల్లు అర్జున్, ఎన్టీఆర్, రామ్ చరణ్



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శస్త్రచికిత్స విజయవంతమైందని, ఆయన క్షేమంగా ఉన్నారని మెగాస్టార్ చిరంజీవి వెల్లడించారు. పవన్ కోలుకోవడానికి వారం రోజులు సమయం పడుతుందని, అభిమానులు ఆందోళన చెందవద్దని కోరారు. ఈ సందర్భంగా జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోలు పవన్ త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియా వేదికగా ఆకాంక్షించారు. సంపూర్ణ ఆరోగ్యంతో ఆయన తిరిగి ప్రజా సేవలో పాల్గొనాలని వారందరూ మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కి శనివారం సాయంత్రం శస్త్రచికిత్స జరిగిందనే సంగతి తెలిసిందే. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ పలువురు సినీ రాజకీయ ప్రముఖులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. తన తమ్ముడి ఆరోగ్య పరిస్థితిపై మెగాస్టార్ చిరంజీవి తాజాగా అప్‌డేట్ ఇచ్చారు. పవన్ ఆరోగ్యం నిలకడగా ఉందని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ పెట్టారు. "కళ్యాణ్ బాబుకు వైద్య ప్రక్రియ విజయవంతంగా జరిగింది. ప్రస్తుతం ఆయన క్షేమంగా ఉన్నారు. ఆరోగ్యం నిలకడగా ఉంది. బాగా కోలుకుంటున్నారు. వైద్యులు చెప్పిన దాని ప్రకారం, ఆయన తన సాధారణ దినచర్యకు తిరిగి రావడానికి సుమారు ఒక వారం పట్టవచ్చు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ అందరి ప్రేమకు, శ్రద్ధకు, ప్రార్థనలకు ధన్యవాదాలు. మనమందరం ఆయనను మన ఆలోచనలలో ఉంచుకుని, ఆయనకు మనోధైర్యం, ఓదార్పు లభించాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిద్దాం" అని చిరంజీవి పేర్కొన్నారు.పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజినోవా కూడా ఇన్స్టాగ్రామ్ వేదికగా హెల్త్ అప్డేట్ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్ పోస్టుని ఇన్స్టా స్టోరీలో పెడుతూ.. "ఆయన కోలుకుంటున్నాడు. అంతా బాగానే ఉంది. థ్యాంక్యూ" అని పోస్ట్ చేశారు. మరోవైపు జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, రామ్ చరణ్, సాయి దుర్గ తేజ్ తదితరులు పవన్ కళ్యాణ్ ఆరోగ్యంపై స్పందించారు. ఆయన త్వరగా కోలుకోవాలంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు."ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. నూతనోత్సాహంతో, సంపూర్ణ ఆరోగ్యంతో మీరు త్వరలోనే తిరిగి ప్రజా సేవలో పాల్గొనాలని కోరుకుంటున్నాను" అని ఎన్టీఆర్ ట్వీట్ చేశారు. "ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు త్వరగా కోలు కోవాలని, ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. మీరు త్వరలోనే పూర్తి శక్తితో తిరిగి రావాలని కోరుకుం టున్నాను" అని అల్లు అర్జున్ పోస్ట్ చేశారు."ఆంధ్రప్రదేశ్ గౌరవ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు త్వరగా, సంపూర్ణంగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను. గతంలో కంటే మరింత దృఢంగా, మీరు తిరిగి విధుల్లోకి రావాలని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను" అని రామ్ చరణ్ పేర్కొన్నారు. "నా ప్రియమైన చిన్న మామయ్య పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి. ప్రజల ప్రేమ, ప్రార్థనలతో పాటు.. మీరు త్వరగా కోలుకోవాలని కోరుతూ నా ప్రగాఢమైన ప్రేమను మీకు పంపుతున్నాను. శస్త్రచికిత్స చాలా విజయవంతంగా జరిగింది. మీరు మళ్ళీ అతి త్వరలోనే ప్రజలకు సేవ చేయడం చూడాలని నేను ఆశిస్తున్నాను. మీ అమూల్యమైన ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉం డండి" అని సాయి దుర్గ తేజ్ ఎక్స్ లో పోస్ట్ చేశారు.

## మీరు మారిపోయారు సార్.. 'వారణాసి' టీమ్‌కి సమ్మర్ హాలిడేస్ ఇచ్చిన జక్కన్న





సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్‌లో వస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' షూటింగ్‌కు చిన్న విరామం లభించింది. ఇప్పటికే 80 శాతం చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు మే నెల మొత్తం సమ్మర్ బ్రేక్ ఇవ్వాలని రాజమౌళి నిర్ణయించు ారు. ఎండల తీవ్రత దృష్ట్యా నటీనటులు, సాం కతిక నిపుణుల ఆరోగ్యంపై దృష్టి పెట్టిన జక్కన్న, ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. సాధారణంగా సెట్‌లో చాలా కఠినంగా ఉండే రాజమౌళి, ఇలా టీమ్ కోసం షూటింగ్‌కు విరా మం ప్రకటించడం ఇండస్ట్రీలో చర్చనీయా ంశమైంది.టాలీవుడ్ ఇండస్ట్రీలోనే కాదు యావత్ సినీ ప్రపంచం అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ ఏదైనా ఉందంటే అది సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న 'వారణాసి'. ఈ సినిమా గురించి వినిపిస్తున్న ప్రతి చిన్న వార్త కూడా సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టిస్తోంది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ విషయంలో రాజమౌళి తీసుకున్న ఒక కీలక నిర్ణయం ఫిల్మ్ నగర్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.సుమారు ?1,400 కోట్లకు పైగా బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీ భారతీయ సినిమా చరిత్రలోనే అత్యంత ఖరీదైన చిత్రంగా నిలవ నుంది. ఇది ఒక 'గ్లోబ్‌ట్రోటింగ్ యాక్షన్ అడ్వెం చర్'. ఈ సినిమా కథ కాలమానాలకు అతీ తంగా, సామాన్య శకం 512 నుండి భవిష్యత్తులోని 2027 వరకు సాగే సోషియో-ఫాంటసీ, సైన్స్ ఫిక్షన్ ఎలిమెంట్స్‌తో కూడి ఉంటుంది. రామాయణంలోని హనుమంతుడి లక్షణాల స్ఫూర్తితో మహేష్ బాబు పాత్ర 'రుద్ర'ను రాజమౌళి డిజైన్ చేశారు.మహేష్ బాబు సరసన గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా 'మందాకిని'గా నటిస్తుండగా, మలయాళ స్టార్ పృథ్వీరాజ్ సుకుమారన్ 'కుంభ' అనే శక్తివంతమైన విలన్ పాత్రలో కనిపిస్తారు. ప్రకాష్ రాజ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాను ప్రత్యేకంగా 1.43:1 ఫార్మాట్‌లో చిత్రీకరిస్తున్నారు. ఈ ఘనత సాధించిన మొదటి నాన్-ఇంగ్లీష్ చిత్రం ఇదే.ప్రస్తుతం హైదరాబాద్‌లోని భారీ సెట్‌లో మహేష్ బాబుపై కొరియోగ్రాఫర్ బాస్కో మార్టిస్ ఆధ్వర్యంలో ఒక అదిరిపోయే సాంగ్ షూట్ జరుగుతోంది. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే 80 శాతం పూర్తయిందని సమా చారం. అయితే ఈ పాట పూర్తి కాగానే మే నెల మొత్తం షూటింగ్‌కు లాంగ్ బ్రేక్ ఇవ్వాలని రాజమౌళి నిర్ణయించుకున్నారట.